Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 90 పేజీలు 8 వెల : 5 ఆదివారం 21 సెప్టెంబర్ 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక




వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్న విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.





చెత్తపన్ను తొలగించమే కాదు..

రాజకీయాల్లో చెత్తను తొలగిస్తా

మాచర్లలో స్వచ్ఛాంద్ర

కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

## రౌడీయిజం చేస్తామంటే

# ఊరుకునేది లేదు

ఎవరి ప్రవర్తన బాగాలేకపోయినా ప్రజలు క్షమించరని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. పల్నాడులో రౌడీయిజాన్ని అణచివేస్తానని చెప్పుకొచ్చారు. చెత్తనే కాదు.. చెత్త రాజకీయాలను కూడా తొలగిస్తానని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని ఉద్ఘాటించారు. పేదరికం లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. పాత వస్తువులు ఇచ్చిన వారికి నిత్యావసర వస్తువులు ఇస్తామని, త్వరలో సంజీవని కార్యక్రమం తీసుకొస్తామని అన్నారు.

2లో..



## 4 గ్రేడ్లుగా పంచాయతీల

# విభజన

కొత్త విధానంలో ప్రతి పంచాయతీకి కార్యదర్శి

గ్రామాల్లో పట్టణ స్థాయి సదుపాయాలు

సమీక్ష సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

అమరావతి: రాష్ట్రంలోని పంచాయతీలను నాలుగు గ్రేడ్లుగా విభజించనున్నట్లు ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. కొత్త విధానంతో ప్రతి పంచాయతీకి కార్యదర్శి స్థాయి అధికారి నుంచి ప్రతి స్థాయిలోనూ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రస్తుత క్లస్టర్ విధానంలో రెండు, మూడు గ్రామ పంచాయతీల బాధ్యతలు ఒక కార్యదర్శి నిర్వహిస్తున్నారని గుర్తుచేశారు. ప్రతి పంచాయతీకీ గ్రేడ్ల వారీగా కార్యదర్శులుండేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. శాసనసభలోని ఉప ముఖ్యమంత్రి కార్యాలయంలో పంచాయతీల్లో అమలు చేస్తున్న విధానాలు, అందులో లోపాలు, చేయాల్సిన మార్పులపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, సాధారణ పరిపాలన, ఆర్థిక, న్యాయ శాఖల ఉన్నతాధికారులు శుక్రవారం ప్రజంటేషన్ ఇచ్చిన సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడారు. 'ప్రస్తుత లోపభూయిష్టమైన పరిపాలన వ్యవస్థలు పంచాయతీల ప్రగతికి అవరోధాలుగా మారాయి. 48 ఏళ్ల క్రితం ఉన్న సిబ్బంది నమూనాయే ఇప్పటికీ అమల్లో ఉంది. గతంలో అమలు చేసిన క్లస్టర్ విధానంలోనూ ఇబ్బందులున్నాయి. పంచాయతీల గ్రేడ్ల నిర్ణయానికి గతంలో ఆదాయాన్ని ప్రాతిపదికగా చేసుకున్నారు. ప్రస్తుతం జనాభా, మండల కేంద్రం, గిరిజన, గిరిజనేతర ప్రాంతం, ఆదాయం అనే అంశాలను విశ్లేషించుకుని నాలుగు గ్రేడ్లుగా విభజించనున్నాం' 'పంచాయతీల్లో పట్టణ స్థాయి సౌకర్యాల కల్పనే లక్ష్యంగా వ్యవస్థలో మార్పులు చేస్తున్నాం. పంచాయతీ కార్యాలయాల్లోనూ పౌర సేవలు సత్వరం
అందేలా పునర్ వ్యవస్థీకరిస్తున్నాం.

గ్రామాల్లో ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోంది' అని పవన్ కల్యాణ్ వివరించారు.

## తిరుమల శ్రీవారికే

# శఠగోపం

రూ.100 కోట్ల పరకా'మనీ' దొంగ వెనుక వైకాపా నేతలు

స్వామివారి పరకామణి దోపిడీ

ఎక్స్ వేదికగా వైకాపా నేతలపై లోకేశ్ విమర్శలు



2లో..




## విదేశాలపై ఆధారపడడమే

# పెద్ద తప్పు



అదే మనకు అతిపెద్ద శత్రువు

విదేశాలపై ఎంతగా ఆధారపడితే అంతగా విఫలం అవుతాం

ట్రంప్ వీసా ఛార్జీలపై ప్రధాని మోడీ పరోక్ష హెచ్చరిక

**మనమంతా కలిసి భారత్‌ను ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థలా మార్చాలి. ఇతరులతో కలిసి నడుద్దాం కానీ, ఆత్మాభిమానంతో బతుకుదాం. 140 కోట్ల మంది భవిష్యత్తును ఇతర దేశాల మీద వదిలేయబోం అని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ శనివారం గుజరాత్‌లో పర్యటించారు.**

'నేడు భారత్ "విశ్వబంధు" స్ఫూర్తితో ముందుకుసాగుతోంది. ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరు. మన అతిపెద్ద శత్రువు ఇతరదేశాలపై ఆధారపడటమే. దీన్ని మనం ఓడించాలి. విదేశాలపై ఎక్కువగా ఆధారపడితే.. దేశ అభివృద్ధి విఫలమవుతుంది. ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం అత్యధిక జనాభా కలిగిన దేశం ఆత్మనిర్భర్‌గా మారాలి. ఇతరులపై ఆధారపడితే మన ఆత్మగౌరవం దెబ్బతింటుంది. భారతదేశ అభివృద్ధిని, భావితరాలను పణంగా పెట్టలేం' అని మోదీ పేర్కొన్నారు.

గాంధీనగర్: హెచ్ 1బీ వీసాలపై అమెరికా అధ్యక్షుడు లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము విధించటంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ మేరకు శనివారం ట్రంప్ నిర్ణయంపై కీలక వ్యాఖ్యలు చేశారు. విదేశాలపై ఆధారపడటమే అన్నింటికన్నా పెద్ద శత్రువని మోదీ పేర్కొన్నారు. విదేశాలపై ఆధారప డొద్దని తాను ఎప్పటినుంచో చెబుతున్నానన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. 'మనమంతా కలిసి ఆ శత్రువును జయించాల్సిన అవసరం ఉంది. విదేశాలపై మనం ఎంతగా ఆధారపడితే మన దేశం అంతలా విఫలం అవుతుంది. మనమంతా కలిసి భారత్‌ను ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థలా మార్చాలి. ఇతరులతో కలిసి నడుద్దాం కానీ, ఆత్మాభిమానంతో

మిగతా 2లో

## భారతీయుల నెత్తిన ట్రంప్

# మరో పిడుగు

హెచ్-1బి వీసాల రుసుము భారీగా పెంపు

ఏటా లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ ఉత్తర్వులు

వీసా కావాలన్నా..రెన్యువల్ చేసుకోవాలన్నా చెల్లించాల్సిందే

నేటినుంచే అమల్లోకి వీసా పెంపు నిబంధనలు

ట్రంప్ నిర్ణయాన్ని సమర్థించిన అమెరికా కామర్స్ సెక్రటరీ హోవర్డ్



2లో..

## రహదారి భద్రత పేరిట

# ప్రజలపైభారమా

వాహనాలు కొంటే పన్ను వేయడమా

రేవంత్సర్కార్ తీరుపై మండిపడ్డ కెటిఆర్



2లో..

## ముగిసిన మిథున్ రెడ్డి

# సిట్ విచారణ



విజయవాడ: మద్యం కుంభకోణం కేసులో వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి రెండో రోజు సిట్ విచారణ ముగిసింది. విజయవాడ సిట్ కార్యాలయంలో అధికారులు ఆయన్ను 4 గంటల పాటు- ప్రశ్నించారు. విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరిచి.. అనంతరం రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించనున్నారు. ఈ కేసులో ఏ4గా మిథున్‌రెడ్డి ఉన్నారు. కుంభకోణంలో ఆయన కీలకంగా వ్యవహరించినట్లు- సిట్ గుర్తించిన విషయం తెలిసిందే. తొలిరోజు శుక్రవారం సైతం మిథున్‌రెడ్డిని 4 గంటలపాటు- విచారించారు. 50కి పైగా ప్రశ్నలు సంధించినట్లు- సమాచారం. ఆయన ఏ ఒక్కదానికీ సరైన సమాధానాలు చెప్పలేదని తెలిసింది. మిథున్‌రెడ్డి కుటు-ంబీకులకు చెందిన పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్ ఖాతాల్లోకి మద్యం ముడుపుల సొమ్ము రూ. 5కోట్లు జమ కావడంపై ప్రధానంగా ప్రశ్నించినట్లు- సమాచారం.

# రహదారి భద్రత పేరిట ప్రజలపైభారమా



హైదరాబాద్: పెరిగిపోతున్న ప్రమాదాల నివారణకు రహదారి భద్రతా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలిస్తే వాటిని అమలు చేయాల్సింది పోయి, వాహన కొనుగోలుదారులపై భారం మోపడం దారుణమని కెటిఆర్ మండిపడ్డారు. ఇది ముఖ్యమంత్రి ప్రజావ్యతిరేక వైఖరికి నిదర్శనం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. రాష్ట్ర బడ్జెట్ నుంచి రోడ్ సేఫ్టీకి నిధులు కేటాయించి భద్రతా ప్రమాణాలను పెంచకుండా ఇలా అమాయక ప్రజలపై భారం మోపడం అత్యంత

దారుణం అని కేటీ-ఆర్ మండిపడ్డారు. హైడ్రా వంటి దిక్కుమాలిన విధానాలతో ప్రభుత్వ ఆదాయాలకు గండికొట్టి, ఇప్పుడు ఆ లోటు-ను పూడ్చలేక సామాన్య ప్రజలపై విరుచుకుపడటం దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారి భద్రతా సెస్ పేరిట ఒక్కో కొత్త వాహనం కొనుగోలుపై ఏకంగా రెండు నుంచి పదివేల వరకూ అదనపు భారం వేయడం పేద, మధ్యతరగతికి చెందిన ప్రజానీకాన్ని దగా చేయడమే అని నిప్పులు చెరిగారు. రెండేళ్లు కావస్తున్నా ఇవ్వాల్సిన గ్యారెంటీ-లను గాలికొదిలేసి, చివరికి ప్రజల నుంచే ముక్కుపిండి రూ.270 కోట్లు- వసూలు చేసే కుట్రచేస్తే కాంగ్రెస్ సర్కారును ప్రజలు క్షమించరు. పైసా పైసా కూడబెట్టు-కుని, అప్పు చేసి మరీ వాహనం కొనుగోలు చేసే వారి జేబులు కొట్టే ఇలాంటి పన్నాగాలకు కాంగ్రెస్ సర్కారు ఇకనైనా స్వస్తి పలకాలి అని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఓట్ల చోరీకి..బోగస్ ఓట్లకు తేడా తెలియదు



హైదరాబాద్: రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి ఫోబియా పట్టుకుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావు మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన పనులు చేయకుండా ప్రతి విషయంలో కేంద్రపై నెపం వేస్తోందన్నారు. అధికారుల కొరతతో పాలనలో శూన్యత నెలకొంది. గ్రూప్ వన్ సమస్యతో సెలెక్ట్ అయినవారూ, కాలేని వారూ బాధపడుతున్నారని అన్నారు. రాష్ట్ర రాజకీయాలు, పాలన, జాతీయ పరిణామాలపై రామ చందర్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి పాలనపై విమర్శలు చేస్తూనే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై కూడా తీవ్రంగా విరుచుకుపడ్డారు. రామ చందర్ రావు మాట్లాడుతూ.. శ్యామ్ పిట్రోడా ఇచ్చిన ట్రైనింగ్ కారణంగా రాహుల్ గాంధీ ఈ స్థితికి వచ్చారు. ఇప్పుడు 'ఓట్ల చోరీ' అనే కొత్త నాటకాన్ని తెరపైకి తెచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. వాస్తవానికి ఓట్ల చోరీ ఏదీ లేదు. బోగస్ ఓట్లు- మాత్రం ఉన్నాయి. బోగస్ ఓట్లు- వేరు, ఓట్ల చోరీ వేరు. ఈ తేడా కూడా తెలియని రాహుల్ గాంధీ ఒకసారి ఓట్ల చోరీ అంటారు, ఇంకోసారి హైడ్రోజన్ బాంబ్ అంటారని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా.. 'సిబిఐ మీద మాకు నమ్మకం ఉంది. ప్రభుత్వం రాసిన లెటర్ ఇప్పటికే సిబిఐ

ముందుంది. కఉ౹ూఆ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగానే పీసీ ఘోష్ విచారణ చేపట్టారు. అయితే ఆ విచారణలో నిందితులు ఎవరు అన్నది తేల్చారా? విచారణ తర్వాత రాజకీయ నాయకులను ఎవరినైనా అరెస్ట్ చేశారా?' అని ప్రశ్నించారు. 'టె-ర్రరిజం, లెఫ్ట్ -టె-ర్రరిజం రెండూ ఒక్కటే. మావోయిస్ట్‌లతో చర్చలు అనేక సార్లు జరిగాయి. కానీ ఆ చర్చల వల్ల హింస తగ్గలేదు, పెరిగింది. హింస పెరగడం వల్లే ఆపరేషన్ కగార్ ముందుకు వచ్చింది. మావోయిస్ట్‌లతో చర్చలు జరపాలా వద్దా అన్నది కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది' అని స్పష్టం చేశారు.

## తిరుమల శ్రీవారికే శఠగోపం



అమరావతి: వైకాపా గజదొంగలు శ్రీవారి సొత్తూ దోచుకున్నారు. వందకోట్ల పరకా'మనీ' దొంగ వెనుక ఆ పార్టీ నేతలు ఉన్నారని మంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. శ్రీవారిని కూడా దోపిడీ చేయడం దుర్మార్గమని అన్నారు. ఈ మేరకు వీడియోను 'ఎక్స్' ఖాతాలో పోస్టు చేశారు. జగన్ ఐదేళ్ల పాలనలో అవినీతి రాజ్యమేలింది. అరాచకం పెచ్చరిల్లింది. దొంగలు, దోపిడీదారులు, మాఫియా డాన్లకు ఏపీని కేరాఫ్ అడ్రస్ మార్చారు. గనులు, భూములు, అడవులు, సమస్త వనరులతోపాటు- జనాన్ని దోచుకున్న జగన్ గ్యాంగ్.. చివరకు తిరుమల శ్రీవారి సొత్తునూ వదల్లేదు. తాడేపల్లి ప్యాలెస్ ఆశీస్సులు, నాటి తితిదే ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అండదండలతో తిరుమల పరకామణిలో దొంగలు పడ్డారు. రూ.కోట్ల విలువైన సొత్తు కొల్లగొట్టారు. ఆ డబ్బులు రియల్ ఎస్టేట్‌లో పెట్టు-బడులు పెట్టారు. తిరుపతిలో భూమన నుంచి తాడేపల్లి ప్యాలెస్ వరకు వాటాలు అందాయని నిందితులే చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా భక్తులు ఎంతో నమ్మకంతో కట్టిన ముడుపులు, హుండీలో వేసిన కానుకలు రూ.వందల కోట్లు- రవికుమార్ దోచుకుని వెళ్లినప్పుడు తితిదే చైర్మన్‌గా ఉన్న భూమన కరుణాకర్ రెడ్డి.. అతడి మనుషులు ఏకంగా ఈ కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేయడానికి యత్నించారు. అధికార అండతో జగన్ గ్యాంగ్ శ్రీవారికి చేయని అపచారం లేదు. భక్తులు మహా ప్రసాదంగా భావించే లడ్డూను కల్తీ చేశారు. అన్న ప్రసాదాన్ని భ్రష్టు పట్టించారు. తిరుమల దర్శనాలను అమ్మేసి సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం

దుర్లభం చేశారు. ఏడుకొండల జోలికి వెళ్లొద్దు, శ్రీవారికి అపచారం తలపెట్టవద్దని.. నాడు చంద్రబాబు బతిమాలి చెప్పినా జగన్ వినలేదు. ఏడుకొండలవాడు చాలా పవర్ ఫుల్ సామి. ఆయనకు అపచారం తలపెట్టినా, ఆయన సన్నిధిలో అవినీతికి పాల్పడినా.. ఏం జరుగుతుందో తెలిసికూడా జగన్, భూమన ఏకంగా పరకామణినే దోచేశారు. గుడిలో హుండీని దోచేసిన పాపాలతో జగన్ గ్యాంగ్ పాపం పండింది. పరకామణి వీడియోలు ఈరోజు బయటపడ్డాయి. నిందితులే వైకాపా పాపాల చిట్టా విప్పబోతున్నారని లోకేశ్ పేర్కొన్నారు.

# విదేశాలపై ఆధారపడడమే పెద్ద తప్పు



బతుకుదాం. 140 కోట్ల మంది భవిష్యత్తును ఇతర దేశాల మీద వదిలేయబోం అని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ శనివారం గుజరాత్‌లో పర్యటించారు. ఈసందర్భంగా అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరని, కానీ.. విదేశాలపై ఆధారపడటమే మన ప్రధాన శత్రువు అని వ్యాఖ్యానించారు. హెచ్-1బీ వీసాల దరఖాస్తు రుసుమును అమెరికా లక్ష డాలర్లకు పెంచుతున్నట్లు- ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించు కున్నాయి. నేడు భారత్ విశ్వబంధు స్ఫూర్తితో ముందుకుసాగుతోంది. ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరు. మన అతిపెద్ద శత్రువు ఇతరదేశాలపై ఆధారపడటమే. దీన్ని మనం ఓడించాలి. విదేశాలపై ఎక్కువగా ఆధారపడితే.. దేశ అభివృద్ధి విఫలమవుతుంది. ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం అత్యధిక జనాభా కలిగిన దేశం ఆత్మనిర్భర్‌గా మారాలి. ఇతరులపై ఆధారపడితే మన ఆత్మగౌరవం దెబ్బతింటుంది. భారతదేశ అభివృద్ధిని, భావితరాలను పణంగా పెట్టలేం' అని మోదీ పేర్కొన్నారు. ఈసందర్భంగా దేశం భరించాల్సిన నష్టాల్లో షిప్పింగ్ రంగం ఒకటని మోదీ పేర్కొన్నారు. 50 ఏళ్ల క్రితం మన దేశంలో తయారుచేసిన నౌకలనే మనం ఉపయోగించుకొనేవాళ్లమన్నారు. కానీ, కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తరువాత ఆ రంగం పూర్తిగా నాశనమైందని ఆరోపించారు. వారి ప్రభుత్వ హయాంలో స్వదేశం లో నౌకల తయారీపై దృష్టిపెట్టకుండా విదేశీ నౌకలకు అద్దెలు చెల్లించేందుకే ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. అందువల్లే ఇప్పటికీ మన వాణిజ్యంలో 90 శాతం విదేశీ నౌకల పైనే ఆధారపడుతున్నా మన్నారు. ఇందుకుగాను మనం ఏటా రూ.6 లక్షల కోట్లు చెల్లిస్తున్నామని వెల్లడించారు. ఇది దేశ రక్షణ బడ్జెట్ కంటే ఎక్కువన్నారు. దీనికి ముందు భావ్‌నగర్‌లో రూ.34,200 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు.

# రౌడీయిజం చేస్తామంటే ఊరుకునేది లేదు




పల్నాడు:రౌడీయిజం చేసినా.. విధ్వంసం చేసినా.. చూస్తూ ఊరుకోను అని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. మాచర్లలో అందరూ సంతోషంగా ఉన్నారని, ఇది శాశ్వతం కావాలని అన్నారు. మాచర్లలో చాలా మంది అరాచకాలు చేశారని.. జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మాచర్లలో సిఎం మీడియాతో మాట్లాడుతూ..మీ పరిసరాల్లోని చెత్తనే కాదు.. రాజకీయ చెత్తనూ తొలగించాలని, జిఎస్టి తగ్గింపుతో ముందే దసరా, దీపావళి వచ్చాయని తెలియజేశారు. నిత్యావసర ధరలు అందుబాటులోకి వచ్చాయని, ప్లాస్టిక్ వినియోగం వల్ల భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని చెప్పారు. చెత్త పన్ను తొలగించడంతోపాటు- చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తామని తెలిపారు. ఎవరి ప్రవర్తన బాగాలేకపోయినా ప్రజలు క్షమించరని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. పల్నాడులో రౌడీయిజాన్ని అణచివేస్తానని చెప్పుకొచ్చారు. చెత్తనే కాదు.. చెత్త రాజకీయాలను కూడా తొలగిస్తానని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని ఉద్ఘాటించారు. పేదరికం లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. పాత వస్తువులు ఇచ్చిన వారికి నిత్యావసర వస్తువులు ఇస్తామని, త్వరలో సంజీవని కార్యక్రమం తీసుకొస్తామని అన్నారు. ఆరోగ్య బీమాకు సాంకేతిక సాయం చేసేందుకు బిల్ గేట్స్ ముందుకొచ్చారని, 2047 కల్లా రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం ఉండేలా ప్రణాళికలు వేస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. కుటుంబంలోని ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని, 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని, పక్కనే నాగార్జున సాగర్ ఉన్నా మాచర్లకు తాగునీటి సమస్య ఉందని అన్నారు. కేంద్రంతో మాట్లాడి చిల్లీ బోర్డు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తానని, వ్యవసాయంలో పురుగుమందుల వినియోగం బాగా తగ్గాలని అధికారులకు సూచించారు. యూరియా వల్ల వ్యాధులు పెరుగుతాయని.. పంజాబ్ పరిస్థితి చూశామని, మాచర్లకు వందపడకల ఆస్పత్రి మంజూరు చేస్తున్నానని వెల్లడించారు. పల్నాడు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని, ఇప్పుడు మాచర్లకు ఎవరైనా స్వేచ్ఛగా వచ్చే పరిస్థితి కల్పించామని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని, దసరా కానుకగా ఆటో డ్రైవర్లకు రూ. వేలు ఇస్తున్నామని అన్నారు.మీ ఇళ్ల వద్దకు వాహనాలు పంపిస్తామని..పాత వస్తువులు ఇవ్వండని, విశాఖ, గుంటూరులో వేస్ట్ టు-ఎనర్జీ ప్లాంట్లు- ఉన్నాయని అన్నారు. త్వరలో రాజమండ్రి, నెల్లూరు, కడప, కర్నూలులో

ఎ÷-లాంట్లు- నిర్మిస్తామని, సంజీవని ప్రాజెక్టు ప్రారంభించబోతున్నామని తెలిపారు. ధనిక, పేద తేడా లేకుండా అందరికీ రూ. 2.5 లక్షల ఆరోగ్య బీమా ఇస్తున్నామని, పేదవారికి దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వైద్యసేవ కింద రూ. 25 లక్షల వరకు ఆరోగ్య బీమా అందజేస్తామని అన్నారు. మాచర్లను మోడల్ మున్సిపాలిటీ-గా మారుస్తామని, పశువులకు హాస్టళ్లు నిర్మిస్తామని.. అన్నింటిని అక్కడికే తరలిస్తామని చెప్పారు. పశువులకు షెడ్లు కట్టిస్తామని.. గడ్డి అక్కడికే పంపిస్తామని, పల్నాడు జిల్లాలో పేదరికం తగ్గేందుకు ప్రత్యేక నిధులు ఇస్తామని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గత జగన్ ప్రభుత్వంలో మాచర్లలో ప్రజాస్వామ్యం లేదని చంద్రబాబు నాయుడు ఆరోపించారు. మాచర్లలో చాలా అరాచకాలు జరిగాయని.. అన్నీ చూశామని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వంలో మాచర్లలో స్వాతంత్ర్యం వచ్చిందన్న ఆనందం ప్రజల్లో ఉందని తెలిపారు. గతంలో ఆత్మకూరు రాకుండా తనను అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికలకు వస్తే దాడులు చేశారని గుర్తుచేశారు. పల్నాడు వైసీపీ నేతలను ఖబడ్దార్ జాగ్రత్తగా ఉండాలంటూ చంద్రబాబు హెచ్చరించారు. రౌడీయిజం, నేరాలు, ఘోరాలు చేస్తే చూస్తూ ఊరుకోనని వార్నింగ్ ఇచ్చారు. ప్రజలపై వైసీపీ నేతలు దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజల ఆస్తులకు రక్షణగా నిలబడదామని పిలుపునిచ్చారు. దసరా కానుకగా ఆటో డ్రైవర్లకు రూ.15వేలు ఇస్తున్నామని ప్రకటించారు. కొందరు మాటలు మాత్రమే చెబుతారని.. తాము చేతల్లో చూపిస్తామని స్పష్టం చేశారు. అందరికీ ఆదాయం పెరగాలనేదే తన లక్ష్యమని ఉద్ఘాటించారు. వాట్సాప్ ద్వారానే అన్ని సేవలు అందిస్తున్నామని వెల్లడించారు. చెత్త నుంచి పెద్దఎత్తున సంపద సృష్టించే అవకాశం ఉందని.. త్వరలోనే రాజమండ్రి, నెల్లూరు, కడప, కర్నూలులో వేస్ట్ టు- ఎనర్జీ ఎ÷-లాంట్లు- ఏర్పాటు- చేస్తామని వివరించారు. జూన్ 26వ తేదీకి ఏపీ మొత్తం ఎ÷-లాస్టిక్ రహితంగా చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



## భారతీయుల నెత్తిన ట్రంప్

# మరో పిడుగు

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైన నాటి నుంచి భారత్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. ఇప్పటికే భారీ పన్నులతో భారత ఎగుమతులను దెబ్బకొట్టిన ట్రంప్.. తాజాగా అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే భారతీయు లకు గట్టి షాకిచ్చారు. హెచ్1బీ వీసా దరఖాస్తు రుసుమును భారీగా పెంచేశారు. హెచ్1బీ వీసా వార్షిక రుసుమును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై శుక్రవారం సంతకం చేశారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం భారత్, చైనాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ ఉత్తర్వు ప్రకారం ఇకపై అమెరికా వేదికగా పని చేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకోవాలంటే ఇకపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సిఉంటుంది. అమెరికాలో

హెచ్1బీ వీసాపై పని చేస్తున్న విదేశీ ఉద్యోగుల్లో దాదాపు 71 శాతం మంది భారతీయులే ఉంటారు. చైనీయులు 11.7 శాతం మంది ఉంటారు. అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణులను నియమించుకునే వీలు కల్పిస్తూ 1990లో హెచ్1బీ వీసాను తీసుకొచ్చారు. ఈ వీసాను ఉపయోగించుకుని ఎంతోమంది విదేశీ నిపుణులు అమెరికాలోకి ప్రవేశించారు. హెచ్1బీ వీసాదారులకు లాటరీ విధానం ఉంది. ఈ వీసా కోసం దరఖాస్తు చేసేందుకు ముందుగా సాధారణ ఛార్జీలు చెల్లించాలి. లాటరీలో ఎంపికైతే అదనపు ఛార్జీలు చెల్లించాలి. ఏడాదికి 85 వేల వీసాలను అమెరికా లాటరీ విధానం ద్వారా జారీ చేస్తుంది. సాధారణంగా కంపెనీలే ఉద్యోగుల హెచ్1బీ వీసా ఛార్జీలను చెల్లిస్తుంటాయి. అయితే ప్రస్తుతం ఆ ఫీజును భారీగా పెంచేయడంతో కంపెనీలు పెను భారాన్ని ఎదుర్కోక తప్పదు. అమెరికాలో ఉద్యోగం చేద్దామని కలలు కంటున్న భారతీయులకు నిజంగానే ఇది పిడుగులాంటి వార్త. దీంతో కొత్త హెచ్1బీ వీసా విధానం భారత్‌తో పాటు-, చైనాపై తీవ్ర ప్రభావం చూపనుంది. ప్రతి హెచ్-1బీ వీసాపై ఏటా లక్ష డాలర్లు రుసుం విధించినట్లు- యూఎస్ కామర్స్ సెక్రటరీ హోవార్డ్ లుట్నిక్ ప్రకటనలో పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే అన్ని పెద్ద కంపెనీలకు వివరించినట్లు- తెలిపారు. మీరు ఎవరికైనా శిక్షణ ఇవ్వదలుచుకుంటే ఇటీవల మన దేశంలోని గొప్ప యూనివర్సిటీల నుంచి పట్టభద్రులైన మన వారికి ఇవ్వండి. అమెరికన్లకు ట్రైనింగ్ ఇవ్వండి. మన ఉద్యోగాలను కొల్లగొడుతున్న వారిని ఇతర దేశాల నుంచి తీసుకురావడం ఆపండని లుట్నిక్ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఈ నిర్ణయానికి టెక్నాలజీ రంగం మద్దతు ఇస్తుందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో వారు చాలా సంతోషిస్తారని తెలిపారు. ట్రంప్ నిర్ణయంపై దిగ్గజ టెక్ కంపెనీలు అయిన యాపిల్, గూగుల్, మెటా ఇంతవరకు స్పందించలేదు. 1990లో అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణుల కోసం హెచ్-1బీ వీసా తీసుకొచ్చారు. హెచ్-1 బి వీసాలను మూడు నుంచి ఆరేళ్ల మధ్య కాలానికి మంజూరు చేస్తారు. దీంతో ఈ వీసాను ఉపయోగించుకొని ఎంతో మంది విదేశీ నిపుణులు అమెరికాలోకి ప్రవేశించి ఉన్నతోద్యోగాల్లో స్థిరపడ్డారు. మరోవైపు గోల్డ్‌కార్డును సైతం ట్రంప్ ప్రకటించారు. దీనికి 10 లక్షల డాలర్లుగా నిర్ణయించారు. దీని ద్వారా అమెరికాకు 100 బిలియన్ డాలర్లు సమకూరే అవకాశం ఉంది. పన్నుల తగ్గింపు, అభివృద్ధి ప్రాజెక్టులకు, రుణాల చెల్లింపులకు గోల్డ్‌కార్డు నిధులు వినియోగించనున్నట్లు ట్రంప్ తెలిపారు.ఈ సందర్భంగా అమెరికా కామర్స్ సెక్రటరీ హోవర్డ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పనికిరాని వ్యక్తులు అమెరికా రావొద్దని, హెచ్1బి అప్లికేషన్ ఫీజు పెంచే సమయంలో ఘాటు- విమర్శలు చేశారు. ఐటి కంపెనీలు అమెరికన్లనే నియమించుకోవాలని, పనికి రాని వ్యక్తులను అమెరికాలోకి రావడాన్ని ఆపేయాల్సిందేనని హోవర్డ్ స్పష్టం చేశారు. హెచ్1బి వీసాలతో అమెరికా వెళ్లేది ఎక్కువగా భారతీయులే ఉండడంతో హోవర్డ్ వ్యాఖ్యలు వారినే అవమానించే విధంగా ఉన్నాయని నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# నేటినుంచి బతుకమ్మ సంబరాలు



నిజామాబాద్: మానవుడి జీవితంతో ముడిపడి ఉన్న ప్రతి వస్తువును ఆరాధనగా చూసి ప్రేమించి పూజించడం మన వారసత్వానికి నిదర్శనం. అందుకే ఆకాశం,నీరు,గాలి, నిప్పు, భూమిలనుపంచభూతాలుగా పూజిస్తున్నాం. మనజీవన విధానం అంతా కూడా ప్రకృతితో మమేకమై ఉంది. ప్రకృతి ఆరాధన అన్నది భారతీయ సంస్కృతితో పెనవేసుకుని ఉంది. పుట్టలను,చెట్లను, పూలను పూజించే గొప్పతనం మనది. దేవీ నవరాత్రులు, బతుకమ్మ పండగలు ఈ కోవలోకే వస్తాయి. ప్రకృతిని పూజించే మహత్తరమైన వేదికలు ఇవి. ఆదివారం నుంచి బతుకమ్మ ఉత్సవాలు, సోమవారం నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ రెండూ కూడా అమ్మవారిని పూజించే పండుగలే. తెలంగాణలో బతుకమ్మకు ఉన్న ప్రత్యేకతే వేరు. ప్రకృతి రమణీయకతకు బతుకమ్మ నిదర్శనం. ఇదో రకంగా గౌరీపూజను చేయడం.. అమ్మవారికి శరన్నవరాత్రులు ఎలా జరుపుతామో తెలంగాణాలో 9రోజులపాటు బతుకమ్మ వేడుకలను అలా జరపడం ఆనవాయితీ. ఈ 9 రోజుల్లో కూడా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలంతా గుమిగూడా ఆడుకోవడం...ఆడపిల్లలను ఇంటికి రప్పించి వేడుక చేయడం పెద్ద సరదా. తెలంగాణ లోగిళ్లలో కులాలకు అతీతంగా బతుకమ్మను పెద్ద ఎత్తున ఆడుతారు. తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకలు, నవ్రరాతుల దేవీ పూజలతో అంతటా సందడి కనిపించనుంది. రంగురంగుల పుష్ప సౌందర్యాల హంగులతో సింగారించు కొనే బంగరు కల్పవల్లిగా బతుకమ్మను తెలంగాణవాసులు భావిస్తారు. ఓ పళ్లెంలో

గుమ్మడి ఆకులు పరచి, వాటిని పసుపు కుంకుమలతో అలంకరిస్తారు. ముందుగా గుమ్మడి పువ్వుల్ని అమర్చి- అక్కడే తంగేడు, బీర, గన్నేరు, నిత్య మల్లె, బంతి వంటి పుష్పాల్నిపేర్చి కూర్చడం కళాత్మకంగా చేస్తారు. అదే పువ్వుల దొంతరపై తమలపాకులో పసుపు గౌరమ్మను అలంకరిస్తారు. ఆ పుష్ప సముదాయాన్నే బతుకమ్మగా వ్యవహరిస్తారు. మహిళలు లయాత్మకంగా అడుగులు వేస్తూ, చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. బతుకమ్మ ఆవిర్భావం, గౌరీదేవి లీలలు, సామాజిక జీవన రీతులు, కుటుంబాల అనుబంధాలు, పురాణగాథలు, ఇతిహాస ఘట్టాల్ని వారు పాటల రూపంలో ఆలపిస్తారు. పసుపుబొట్టు పేరిట తాంబూలాలు ఇచ్చి పుచ్చుకొంటారు. బతుకమ్మను పసుపు, కుంకుమలతో ఆరాధించి వివిధ రకాల పదార్థాల్ని నివేదన చేస్తారు. ఆటపాటల అనంతరం, ప్రతి నిత్యం జలాశయాల్లో నిమజ్జనం చేయడం ఈ సంప్రదాయంలో ఒక భాగం. ప్రకృతి స్వరూపిణిగా అమ్మవారిని భావించి, వివిధ పుష్పాలతో పేర్చి 'బతుకమ్మ'గా ఆరాధిస్తారు. బతుకమ్మగా పిలిచే గౌరమ్మ అయినా, దేవీరూపాలలోని పదుగురు అమ్మలయిన లలితాదేవి, అన్నపూర్ణ, రాజరాజేశ్వరి, పార్వతి, మహాలక్ష్మి, గాయత్రి, సరస్వతి, దుర్గ, మహిషాసురమర్దని, అపరాజితాదేవి అందరూ పరాశక్తికి చెందిన ప్రధాన, ఉపప్రధాన, అంశాత్మక స్వరూపాలేనని మన పురాణాలు చెబుతు న్నాయి. భూమిమీది మట్టి, చెట్టు, నీరు, నిప్పులలోనే కాదు, గ్రామగ్రామాన వెలసిన ఎల్లమ్మ, బాలమ్మ, పోలేరమ్మ, పెద్దమ్మలు.. వంటి అమ్మలంతా ఆమెకు ప్రతీకలు, ప్రతిరూపాలే. ఇంతేనా, సమస్త సృష్టికే ఆమెనే మూలం.మహాలయ అమావాస్య నుంచి మహర్నవమి వరకు సాగే ఈ ఉత్సవం తెలంగాణ సాంస్కృతిక సౌరభాల్ని వెదజల్లుతుంది.అందుకే మన జీవన విధానం, సామాజిక ఏకత్వానికి మన పండుగలు ప్రతీకలుగా నిలుస్తున్నాయి. జాతి చరిత్రకు, సంస్కృతికి, సంప్రదాయ వైభవానికి ఈ ఉత్సవాలు ఉపకరిస్తున్నాయి. తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగలో ప్రకృతి ఆరాధనతో పాటు

కుటుంబ కట్టుబాటు, ఆచారాలు ఇమిడి ఉన్నాయి. సంఘంలో క్రమశిక్షణకు, వ్యక్తుల ఆధ్యాత్మిక సరళికి ఇవి దోహదం చేస్తున్నాయి. ఈ పరంపర లోకే ఆశ్వయుజ మాసంలో నిర్వహించే శరన్నవరాత్రులు కూడా వస్తాయి. ఆటపాటల నేపథ్యంగా, నిత్య జీవన రీతికి అనుగుణంగా ఈ సంబరాల్ని కొనసాగిస్తారు. ప్రాణశక్తి, ప్రాణధాత్రి, ప్రాణేశ్వరి అనే ఆదిశక్తి నామాలకు ప్రతిబింబం. బతుకమ్మ అంటే బతుకునివ్వడంతో పాటు, సకల ప్రాణులకూ జీవశక్తిని అందజేసే ప్రకృతి, ఆకృతి- బతుకమ్మ. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ సందడి విలసిల్లుతుంది. పూర్ణత్వానికి సంకేతం- తొమ్మిది. నవ విధ భక్తి మార్గాలకు, నవ నిధులకు ప్రతిబింబంగా బతుకమ్మను తొమ్మిది రకాల పుష్పాలతో తొమ్మిది వరసల్లో అమరుస్తారు. ఈ తొమ్మిది రోజుల్లో- మొదటి, రెండో రోజుల్లో బొడ్డెమ్మగా, మూడో రోజు లక్ష్మీదేవిగా, నాలుగో రోజు గౌరమ్మగా ఆరాధిస్తారు. అయిదో రోజు అట్ల బతుకమ్మగా, ఆరో రోజు అలిగిన బతుకమ్మగా, ఏడో రోజు చకినాల బతుకమ్మగా, ఎనిమిదో రోజు దుర్గమ్మగా, తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మగా ఆరాధించడం సంప్రదాయం. తొమ్మిది రోజులూ గౌరీదేవి 'పూలమ్మ'గా పుట్టింటికి తరలి వచ్చినట్లు భావిస్తారు. తమ ఇంటి ఆడబిడ్డగా బతుకమ్మను భావిస్తూ, ఆరాధన చేస్తారు. తొమ్మిదో రోజున సద్దుల బతుకమ్మకు సాగనంపు వేడుక నిర్వహిస్తారు. గౌరమ్మను అత్తవారింటికి- అంటే, శివుడి వద్దకు పంపుతూ, సకల సౌభాగ్యాలూ అనుగ్రహించడానికి మళ్లీ తరలిరమ్మని వేడుకుంటారు. ప్రకృతి నుంచి ఆవిష్కృతమైన పూల పుంత బతుకమ్మ. జలాల్లో సమ్మిళితమై, చివరికి ఆ ప్రకృతిలోనే మమేకమవుతుంది. పూలతో బతుకమ్మ ఆవిర్భవించడం, ఆటపాటలతో అలరింతగా వేడుక చేయడం, నిమజ్జనంతో అనంత ప్రకృతిలో సంలీనం కావడం అనేవి- జగన్మాత సృష్టి, స్థితి, లయాత్మక తత్వాలకు సంకేతాలుగా భావించాలి. నవరాత్రుల్లో చేసే

చక్రార్చనకు మరో రూపమే బతుకమ్మ ఆరాధన. ఇచ్ఛాశక్తి, క్రియాశక్తి, జ్ఞానశక్తుల సమ్మేళన రూపం ఆమె. 'ప్రకృతిని పూజించండి, పరిరక్షించండి. ఆ ప్రకృతే మిమ్మల్ని రక్షిస్తుంది' అనే సామాజిక ఆత్మీయ సందేశాన్ని బతుకమ్మ అందిస్తుంది.

# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే కూటమి ప్రభుత్వ ధ్యేయం.... గిత్త.

**ఎన్టీఆర్ జలాశయంలో గంబుషీ యా చేపల విడుదల.**

**ఉల్లి రైతులను ఆదుకున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదే.**

**పూర్తిగా నష్టపోయిన ఉల్లి రైతులకు హెక్టారుకు 50 వేల నష్టపరిహారం అందజేత.**




**నందికొట్కూర్ ఉత్తేజిత ప్రతినిధి సెప్టెంబర్ 20-**

: ప్రజలు ఆరోగ్యంగా జీవించేందుకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగానే స్థానిక ఎన్టీఆర్ జలాశయంలో గంబుషియ చేపలను నంద్యాల జిల్లా మలేరియా శాఖ ఆధ్వర్యంలో శనివారం నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయ సూర్య విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. పెద్దపెద్ద నీటి కుంటల్లో దోమల ప్రబలకుండా గంబు సియా చేపలు ఆ దోమలను ప్రభులనీయకుండా చేస్తాయన్నారు. దోమల వల్లనే ప్రజలు సీజనల్ వ్యాధులకు గురై అనారోగ్య బారిన పడుతున్నారని ఆయన తెలిపారు. అలాగే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధన కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. కర్నూలు జిల్లాలో ఖరీఫ్ లో అధిక శాతం లో ఉల్లి పంటను సాగు చేశారని అయితే పంట చేతికి వచ్చే సమయానికి రైతులకు ధర లేకపోవడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులను



ఆదుకునేందుకు ఉల్లి క్వింటాల్ కు రైతుల రూ 1200 గిట్టుబాటు ధర కల్పించి మార్క్ పేడ్ ద్వారా కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచారన్నారు. దీంతోపాటు పూర్తిగా నష్టపోయిన ఉల్లి రైతులను ఆదుకునేందుకు హెక్టారుకు రూ 50 వేలు ఇచ్చి ఆదుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రైతులను ఆదుకునేందుకు రైతు భరోసా పథకం కింద ఏడాదికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రూ 2000 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా ఇప్పటికీ రైతుల అకౌంట్లో వేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం తప్ప ఇప్పటివరకు ఖరీఫ్ లో నష్టపోయిన రైతులను ఆదుకున్న ప్రభుత్వాలు లేవన్నారు. కూటమి ప్రభుత్వం ఒకవైపు అభివృద్ధి సంక్షేమం అనే రెండు కళ్ళ అనే విధంగా ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలకు అధికారులు,ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాదరెడ్డి నంద్యాల జిల్లా మలేరియా అధికారి చిమ్మే చంద్రశేఖర్,

నందికొట్కూర్ మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ, కౌన్సిలర్లు మొల్ల జాకీర్ గుంజుపల్లి భాస్కర్ రెడ్డి, కాటేపోగు చిన్నరాజు, టిడిపి నాయకులు బైరెడ్డి నగర్ గిరి,షెకిల్ అహ్మద్,కళాఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సులభమైన పద్ధతిలో బోధించాలి: ఎంఈఓ జ్యోతి



**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ సెప్టెంబర్ 20**

ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యేలా సులభమైన బోధన పద్ధతులు ఉపయోగించి విద్యనందించాలని సి.బెళగల్ మండల విద్యాశాఖ అధికారి జ్యోతి అన్నారు. శనివారం సి.బెళగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు పుస్తక పరిజ్ఞానంతో పాటు ఆధునిక టెక్నాలజీకి తగ్గట్టుగా విద్యార్థుల మేధాశక్తిని పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. పాఠ్యాంశా న్ని బోధించే సమయంలో ఉపాధ్యాయులు బోధనోపకరణాలు ఉపయోగిస్తూ, విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలని తెలిపారు.

**ఉపాధ్యాయ కరదీపికలు పంపిణీ:**

విద్యావ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా ఉపాధ్యాయులకు కరదీపిక (టీచర్ హ్యాండ్ బుక్స్)లను అందిస్తోందని ఎంఈఓ జ్యోతి అన్నారు. శనివారం ఎంఈఓ కార్యాలయం నందు ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ కర దీపికలను పంపిణీ చేశారు.ఎస్‌సీఈఆర్టీ సహకారంతో సమగ్రశిక్ష ద్వారా సామర్థ్య ఆధారిత బోధన, అభ్యాసన ఉపాధ్యాయ వనరుల పేరుతో వీటిని రూపొందించిందని,బోధనలో కొత్తదనాన్ని ప్రోత్సహించేలా, విద్యాప్రమాణాలు పెంచేలా ఉపాధ్యాయ కర దీపికలు ఉన్నాయని తెలిపారు.

**ఎంఆర్సి కి చేరుకున్న పాఠ్యపుస్తకాలు:**

విద్యార్థులకు అందించే రెండో విడత పాఠ్యపుస్తకాలు శుక్రవారం ఎంఆర్సికి చేరుకున్నాయని ఎంఈఓ జ్యోతి తెలిపారు. అతి త్వరలోనే రెండో విడత పాఠ్యపుస్తకాలు పాఠశాలలకు అందజేస్తామని ఆమె తెలిపారు.

# 10 రోజుల్లో 46 శాతం పెరిగిన స్టాక్.. 5 ఏళ్లలో లక్షకు రూ.17 లక్షలు!

రక్షణ రంగానికి చెందిన హైదరాబాద్ కంపెనీ స్టాక్ అదరగొట్టింది. కేవలం 10 సెషన్లలోనే ఏకంగా 46 శాతం లాభాలు అందించింది. అదే అపోలో మైక్రో సిస్టమ్స్. ఈ కంపెనీ స్టాక్ గత 5 సంతవ్సరాల్లో 1631 శాతానికిపైగా లాభాలతో లక్షను రూ.17 లక్షలకుపైగా చేసింది. ఈ స్టాక్ వివరాలు ఇప్పుడే తెలుసుకుందాం.

స్మాల్ క్యాప్ కేటగిరీకి చెందిన రక్షణ రంగంలో సేవలందించే ప్రముఖ కంపెనీ అపోలో మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్ స్టాక్ అదరగొట్టింది. రూ.4 వేల కోట్ల మార్కెట్ క్యాప్ కలిగిన ఈ హైదరాబాద్ కంపెనీ స్టాక్ తమ ఇన్వెస్టర్లపై కాసులు కురిపిస్తోంది. ఇటీవలి సెషన్స్‌లో గమనిస్తే దూసుకెళ్తోంది. స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో గత 10 సెషన్లను గమనిస్తే ఈ స్టాక్ ఏకంగా 46 శాతం మేర లాభాలు ఇచ్చింది. షేరు ధర రూ.93 నుంచి రూ.135 పైకి చేరింది. అంతే కాదు గత ఐదేళ్లలో చూసుకుంటే తమ ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ రిటర్న్స్ అందించింది.

హైదరాబాద్ కేంద్రంగా రక్షణ రంగానికి సంబంధించిన పలు ఉత్పత్తులను తయారు చేస్తోంది అపోలో మైక్రో సిస్టమ్స్. ఇటీవలే డిఫెన్స్ రీసర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ నుంచి రూ.6.14 కోట్లు విలువైన ఆర్డర్ దక్కించుకున్నట్లు ప్రకటించింది. అలాగే కొద్ది రోజుల క్రితమే ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రెండో త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. అందులో కొత్త ఆర్డర్ రూ.130.96 కోట్లు విలువైనవి పొందినట్లు తెలిపింది. ఈ గణాంకాలు పరిశీలిస్తే కంపెనీ ఆర్డర్ బుక్ మంచి స్థానంలో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ స్టాక్ కొనుగోలు చేసేందుకు మదుపరులు మొగ్గు చూపుతున్నారు. దీంతో లాభాల్లో దూసుకెళ్తోంది.

అపోలో మైక్రో సిస్టమ్స్ హైదరాబాద్ కేంద్రంగా ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రో మెకానికల్, ఇంజినీరింగ్ డిజైన్, తయారీ, సరఫరా వంటి సేవలు అందిస్తోంది. డిఫెన్స్, స్పేస్, హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ సెక్టార్లలో వివిధ ఉత్పత్తుల డిజైన్, తయారీ, హై పర్ఫామెన్స్ మిషన్, టై క్రిటికల్ సొల్యూషన్స్ అందిస్తోంది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల, రక్షణ మంత్రిత్వ శాఖకు వివిధ ఉత్పత్తుల డిజైన్, డెవలప్మెంట్, సరఫరా చేస్తోంది.




ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో కంపెనీ రెవెన్యూ 84.38 శాతం పెరిగి రూ.161 కోట్లుగా నమోదు చేసింది. నెట్ ప్రాఫిట్ రూ.15.7 కోట్లుగా నమోదు చేసింది. అంతకు ముందు ఏడాది ఇది రూ.7 కోట్లుగానే ఉంది. స్టాక్ మార్కెట్‌లో చైనా కొత్త వైరస్ హెచ్ఎంపీవీ భయాలు నెలకొన్న వేళ సూచీలు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. దీంతో అపోల్ మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్‌లోనూ లాభాల స్వీకరణ కొనసాగుతోంది. అమ్మకాల ఒత్తిడితో ఇవాళ్టి ట్రేడింగ్ సెషన్‌లో ఈ వార్త రాసే సమయానికి 2.48 శాతం నష్టంతో రూ.132.28 వద్ద ట్రేడింగ్ అవుతోంది. ఈ స్టాక్ 52 వారాల గరిష్ఠ ధర రూ.147.55గా ఉండగా కనిష్ఠ ధర రూ.87.99 వద్ద ఉంది. ఈ స్టాక్ గత 5 సంవత్సరాల్లో 1631 శాతం పెరిగింది. అంటే లక్ష రూపాయలు పెట్టిన వారికి రూ.17.31 లక్షల పైన వస్తాయి.

# జిల్లాలోని మిగిలిన 206 చెరువులు నీటితో నింపటానికి చర్యలు తీసుకోవాలి




భూగర్భ జలాలను గణనీయంగా పెంచాలిజిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి

కర్నూలు, సెప్టెంబర్ 20: – జిల్లాలోని మిగిలిన 206 చెరువులు నీటితో నింపటానికి చర్యలు తీసుకోవాలి అని భూగర్భ జలాలను గణనీయంగా పెంచాలి అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి ఇరిగేషన్ శాఖ సమీక్షా సమావేశంలో సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సాయంకాలం జీల్లా కలెక్టర్ ఇరిగేషన్ శాఖ సమీక్షా సమావేశం నిర్వహించి ప్రాజెక్టుల పురోగతి, సాగునీటి సదుపాయాలు, నిల్వలు, నీటి పంపిణీ కి సంబంధించిన ప్రణాళికలు, మరియు కావలసిన ఏర్పాట్లపై వివరంగా ఆరా తీశారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రముఖ నీటి వనరుల ప్రాజెక్టులు వేదవతి , క్రిష్ణగిరి, గుండ్రేవుల, గాజులదిన్నె కోసిగి, పందికోన( పత్తికొండ ) , హాలహర్వి, మొలగవల్లి , హెచ్ ఎన్ ఎస్ ఎస్, టి బి ఎల్ ఎల్ సి మొదలగు ప్రాజెక్టులు వాటి వివరాలు, నీటి లభ్యత ,ఆయకట్టు, మిగిలిన సర్వే పనులు, చెల్లించవలసిన మొత్తాలు మొదలగు విషయాల పై వివరంగా ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందులో ముఖ్యంగా అవార్డు అయిన భూములకు ఎంత సొమ్ము చెల్లించాలి అన్న విషయాలు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మరియు ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో చేసిన ఒక నివేదికను వెంటనే సమర్పించవలసిందిగా ఆదేశించినారు. జిల్లాలో హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా నింపుతున్న 40 ట్యాంకులు కు అదనంగా మిగిలిన 206 చెరువులను నింపడానికి తీసుకోవలసిన చర్యలను , ఖర్చు వివరాలను నివేదిక ద్వారా వెంటనే తెలియపరచవలసిందిగా అధికారులను ఆదేశించారు. జిల్లాలో భూగర్భ జలాలను పెంచడానికి అన్ని చర్యలు తీసుకునే విధంగా ప్రణాళికలు ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సూపరిండెంట్ ఇంజనీర్ బాలచంద్రారెడ్డి,ఎస్ఈ ఆర్ డబ్లు ఎస్ మానోహర్ ,హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఎస్ఈ పాండు రంగయ్య,ఎస్ డి సి లు వెంకటేశ్వర్లు, అనూరాధ , ఇంజనీర్లు ప్రసాద్, గుణకర్ రెడ్డి , రామ కృష్ణ, యురీనీట్ 3 చెందిన అధికారులు పాల్గొన్నారు.

# రిబేట్ ఫామ్స్ అప్డేట్ చేసిన ఐటీ శాఖ..

ఆదాయపు పన్ను శాఖ కీలక ప్రకటన చేసింది. సెక్షన్ 87ఏ ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ ఐటీఆర్ ఫామ్స్ అప్డేట్ చేసినట్లు తెలిపింది. దీని ద్వారా రూ.25 వేల వరకు ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసుకునే అవకాశం లభించినట్లయింది. ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 87ఏ కింద ట్యాక్స్ రిబేట్ పొందేందుకు అర్హత ఉన్న ట్యాక్స్ పేయర్లకు శుభవార్త అందించింది ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం. ఎవరైతే జులై 5, 2024 తర్వాత ట్యాక్ రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు అవకాశం కోల్పోయారో వారికి మరో అవకాశం లభించింది. బాంబే హైకోర్టు ఆదేశాల మేరకు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు సీబీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. సెక్షన్ 87ఏ కింద ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు జనవరి 15, 2025 వరకు అవకాశం ఇచ్చింది. ఇప్పుడు ఐటీఆర్ ఫామ్స్ 2, 3లో అప్డేట్ చేసిన ఎక్సెల్ యుటిలిటీలను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని ద్వారా ఆర్థిక సంవత్సరం 2023-24కు సంబంధించిన సెక్షన్ 87ఏ రిబేట్ కోసం క్లెయిమ్ చేసుకోవచ్చు. అలాగే యుటిలిటీలు సైతం త్వరలోనే అందుబాటులోకి వస్తాయని తెలిపింది. ఈ




మేరకు సోమవారమే ఓ ప్రకటన జారీ చేసింది. కొత్త సదుపాయం ప్రకారం ఐటీఆర్ ఎక్సెస్ యుటిలిటీలో మాన్యువల్‌గా ట్యాక్స్ రిబేట్ కాలమ్ ఎడిట్ చేసుకోవచ్చు. ఆ తర్వాత ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసినట్లు వాలిడేట్ చేయాల్సి ఉంటుంది. ఒక వేళ మీరు ట్యాక్స్ రిబేట్ కాలమ్ ఖాళీగా వదిలేస్తే ఎలాంటి రిబేట్ రాదని గుర్తుంచుకోవాలి. అలాగే పూర్తి వివరాలు తెలుసుకుని అప్డేట్ చేయాలని పన్ను నిపుణులు సూచిస్తున్నారు. అర్హత కలిగిన ట్యాక్స్ పేయర్లందరూ సెక్షన్ 87ఏ కింద రిబేట్ క్లెయిమ్ చేసుకోవచ్చు. వారు బిలెటెడ్ ఐటీఆర్ లేదా రివైజ్డ్ ఐటీఆర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ ఇ-ఫైలింగ్ ఐటీఆర్ పోర్టల్ ద్వారా ఫైల్ చేసిన ఐటీఆర్‌ని ప్రాసెస్ చేసేందుకు ఆధారిత యుటిలిటీ అనేది బ్యాకెండ్‌లో సాయం చేస్తుందని పన్ను నిపుణులు చెబుతున్నారు. స్వల్ప కాలిక మూలధన లాభాలు వంటి ప్రత్యేక ఆదాయం ఉన్నట్లయితే సెక్షన్ 87ఏ పన్ను రాయితీని క్లెయిమ్ చేసేందుకు ఎక్సెస్ ఐటీఆర్ యుటిలిటీలో రిబేట్ కాలమ్‌ను మాన్యువల్‌గా సవరించడం మాత్రమే పరిష్కారంగా సూచిస్తున్నారు. ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం జనవరి 7వ తేదీన ఐటీఆర్ ఫామ్స్ ఐటీఆర్-2, ఐటీఆర్- 3 అప్డేట్ చేసినట్లు తెలిపింది. అయితే హెచ్‌టీ ఎంఎల్ యుటిలిటీ అందుబాటులోకి రాకపోవడంతో సెక్షన్ 87ఏ కింద రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు ఇంకా అనుమతి ఒచడం లేదని పలువురు ట్యాక్స్ పేయర్లు ఫిర్యాదులు చేస్తున్నారు. ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు జనవరి 15, 2025 వరకే అవకాశం ఉంది. ఇప్పటికే వారం గడిచి పోయిన క్రమంలో మళ్లీ ఆందోళన నెలకొంది. హెచ్‌టీఎంఎల్ యుటిలిటీ అందుబాటులోకి తీసుకురాకపోవడంపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గడువు పెంచినా సరైన సదుపాయాలు అందుబాటులోకి తేలేదని పేర్కొంటున్నారు.

## 50 వేలు గ్యారెంటీ రిటర్న్స్!

ఎల్ఐసీ జీవన్ ఉత్సవ్ ప్లాన్ కొనుగోలు చేసేందుకు వయసు 90 రోజుల నుంచి గరిష్ఠంగా 65 ఏళ్లుగా ఉంది. కనీస బేసిక్ సమ్ అష్యూర్డ్ రూ.5 లక్షలుగా ఉంటుంది. అంటే మీరు చెల్లించే ప్రీమియం మెచ్యూరిటీ సమయానికి రూ.5 లక్షలు నిండాల్సి ఉంటుంది. జీవన్ ఉత్సవ్ పాలసీ ప్రీమియమ్ కాల వ్యవధి 5-16 ఏళ్ల మధ్య ఉంటుంది. తమకు అనువైన టర్మ్ ఎంచుకోవచ్చు. ఈ పాలసీ కొనుగోలు చేసిన తర్వాతా నిర్దేశిత సమయం నుంచి ప్రతి సంవత్సరం పెట్టుబడిలో 10 శాతం చొప్పున పాలసీదారుడికి జీవితాంతం అందిస్తారు. పాలసీదారుడు 100 ఏళ్లు జీవించి ఉంటే అప్పటి వరకూ డబ్బులు వస్తూనే ఉంటాయి.

ప్రీమియం టర్మ్ 5 ఏళ్లు ముగిసిన తర్వాత మరో 5 సంవత్సరాలు డిఫెర్డ్ పీరియడ్ ఉంటుంది. అంటే 5 ఏళ్లు వేచి ఉండాలి. ఆ తర్వాత ఏడాది అంటే 11వ సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం సమ్ అష్యూర్డ్ నుంచి 10 శాతం మీకు చెల్లిస్తారు. అంటే రూ.5 లక్షల పాలసీ తీసుకున్నారు కాబట్టి అందులో 10 శాతం అంటే రూ.50 వేలు వస్తాయి. పాలసీదారుడు జీవించి ఉన్నంత కాలం గ్యారెంటీ రిటర్న్స్ ఉంటాయి.

# ట్రూడో రాజీనామాతో కెనడాకు కొత్త ప్రధాని..

నాలుగు రోజుల క్రితమే కెనడా ప్రధాన మంత్రి పదవకి.. జస్టిన్ ట్రూడో పదవికి రాజీనామా చేశారు. ప్రధాని పదవితో పాటు లిబరల్ పార్టీ అధ్యక్ష పదవి నుంచి కూడా తప్పుకున్నాడు. దీంతో ఆ దేశానికి కొత్త ప్రధాన మంత్రి రాబోతున్నాడు. ముఖ్యంగా మార్చి 9వ తేదీన లిబరల్ పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకుంటామని ఆ పార్టీ ప్రకటించింది. దీంతో ఆ అధ్యక్ష పదవిలోకి వచ్చే వ్యక్తే.. ఆ దేశ నూతన ప్రధాని అవుతాడని అంతా అనుకుంటున్నారు.

జనవరి 6వ తేదీన కెనడా ప్రధాన మంత్రి తన పదవి నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించి అందరికీ షాక్ ఇచ్చారు. అలాగే లిబరల్ పార్టీ అధ్యక్ష పదవీ బాధ్యతల నుంచి కూడా వైదొలుగుతున్నట్లు వివరించారు. అయితే ఈ స్థానాల్లోకి మళ్లీ ఎవరు వస్తారనే ఆసక్తి అందరిలోనూ నెలకొంది. ఈక్రమంలోనే తాజాగా లిబరల్ పార్టీ కీలక ప్రకటన చేసింది. తమ పార్టీ అధ్యక్షుడిని మార్చి 9వ తేదీన ఎన్నుకుంటామని ప్రకటించింది. అయితే ఆ పార్టీ అధ్యక్ష పదవిలోకి రాబోయే వ్యక్తే ఆ దేశ ప్రధాని కూడా అవుతాడని అంతా భావిస్తున్నారు. ఆ పూర్తి వివరాలు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

2015లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన కెనడా ప్రధాన మంత్రి బాధ్యతలను

**ఓవైపు సొంత పార్టీ నేతలే పదవి నుంచి దిగిపోవాలని డిమాండ్ చేయడం, మరోవైపు ఇతత దేశాల నేతలు ఇబ్బంది పెట్టడంతో.. తీవ్ర ఒత్తిడికి లోనయ్యారు జస్టిన్ ట్రూడో. ఈక్రమంలోనే తాను అధ్యక్ష పదవి నుంచి వైదొలగాలని డిసైడ్ అయ్యారు. జనవరి 6వ తేదీ రోజు తాను కెనడా ప్రధాని పదవితో పాటు, లిబరల్ పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలనుకుంటున్న వివరించారు.**

చేజిక్కుంటున్నారు జస్టిన్ ట్రూడో. అయితే ఈమధ్య కాలంలో సొంత పార్టీ ఎంపీల నుంచి ఆయనపై



తీవ్ర వ్యతిరేకత వచ్చింది. మరోవైపు అమెరికా నుంచి కూడా పెద్ద ఎత్తున ఒత్తిడి మొదలు అయింది. ఇటీవలే అమెరికా ఎన్నికల్లో విజయం సాధించిన ట్రంప్.. పదవీ బాధ్యతలు స్వీకరించకముందే కెనడాపై 25 శాతం సుంకాలు విధిస్తామని తెలిపారు. అలాగే వలసలు, అక్రమ రవాణా నిరోధించకపోతే కెనడాను తమ దేశ 51వ రాష్ట్రంలో చేర్చుకుంటామని ప్రకటించారు.

ఇలా ఓవైపు సొంత పార్టీ నేతలే పదవి నుంచి దిగిపోవాలని డిమాండ్ చేయడం, మరోవైపు ఇతత దేశాల నేతలు ఇబ్బంది పెట్టడంతో.. తీవ్ర ఒత్తిడికి లోనయ్యారు జస్టిన్ ట్రూడో. ఈక్రమంలోనే తాను అధ్యక్ష పదవి నుంచి వైదొలగాలని డిసైడ్ అయ్యారు. జనవరి 6వ తేదీ రోజు తాను కెనడా ప్రధాని పదవితో పాటు, లిబరల్ పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలనుకుంటున్న వివరించారు. అలాగే కొత్త నేతను ఎన్నుకున్న తర్వాతే ఇదంతా జరుగుతందని చెప్పుకొచ్చారు. కొత్త ప్రధాని ఎంపిక ప్రక్రియను కొనసాగించేందుకు మార్చి 24వ తేదీ వరకు పార్లమెంటును వాయిదా వేస్తున్నట్లు జస్టిన్ ట్రూడో స్పష్టం చేశారు. ఇక అప్పటి నుంచి కెనడా తదుపరి ప్రధాని ఎవరనే దానిపై పెద్ద ఎత్తున ఆసక్తి నెలకొంది. మార్చి 9వ తేదీన పార్టీ అధ్యక్షుడు ఎవరో తేలుస్తామని పార్టీ చెప్పగా.. ప్రధాని కూడా ఆయనే అవుతాడని అంతా డిసైడ్ అయిపోయారు. ముఖ్యంగా ఈ పదవిని చేజిక్కుంచుకునేందుకు అనేక మందే లైన్లో ఉన్నారు. కానీ ఎక్కువగా ఈ ఐదుగురిలోనే అధ్యక్ష పదవి వరించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. వారిలో భారత సంతతికి చెందిన ఎంపీలు అనితా ఆనంద్, జార్జ్ చాహల్, చంద్ర ఆర్యలతో పాటు క్రిస్టినీ ఫ్రీలాండ్, మార్క్ కార్నీ పేర్లు వినిపిస్తున్నాయి. చూడాలి మరి ఏం జరగనుంది అనేది.

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం ...

**కర్నూలు జిల్లా...**




కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్ ఐపియస్ గారు. జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు. ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్ ఐపియస్ గారు, జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారులు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్భంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా పోలీసు కార్యాలయం, కర్నూలు.

# తిరుమల శ్రీవారి పరాకామని కుంభకోణాన్ని మరోసారి వెలుగులోకి తీసుకువచ్చిన టీటీడీ బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి..

సాక్షాధారాలతో మీడియా కు వివరణ..



**తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్ 20.**

టిటిడి మాజీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి, మాజీ ఈవో ధర్మారెడ్డి మాజీ సి ఎం జగన్మోహన్ రెడ్డి పరాకామని కుంబకోణంలో భాగస్వాములు..దేవుడి సొమ్మును పప్పు బెల్లల్లా పంచుకొన్నారు..తిరుమలలో భక్తులు మరిచిపోయి వెళ్లిపోయిన వస్తువులు నగదు, ఆభరణాలు, సెల్ ఫోన్లు, చార్జర్లు, వాచీలు ఇతర విలువైన వస్తువులను కూడా అప్పటి అధికారులు శ్రీవారి హుండీకి సమర్పించకుండా గుట్టు చప్పుడు కాకుండా పంచుకున్నవైనం!శ్రీవారి పరకామణి కుంభకోణం కేసును సి బి సి ఐ డి విచారణ చేపట్టింది.. 2023 సంవత్సరంలో జరిగిన తిరుమల శ్రీవారి పరకమాని కుంభకోణాన్ని సాక్ష్యాధరలతో తిరుపతి ప్రెస్ క్లబ్ జరిగిన మీడియా సమావేశంలో సాక్షాదారాలతో సహా తుడా చైర్మన్, టిటిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి,టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి తో బయటపెట్టారు. ఈ సందర్భంగా దివాకర్ రెడ్డి మాట్లాడుతూ టీటీడీ అధికారి రవికుమార్ పరకమని లో ప్రతి రోజు లక్షలాది రూపాయలు విలువయిన డాలర్స్ దొంగలించి తిరుపతి చెన్నై తదితర ప్రాంతాలలో కోట్లాది రూపాయల ఆస్తులను కొనుగోలు చేశాడన్నారు. ఈ రవి కుమార్ వ్యవహారంలో అప్పటి టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, మాజీ ఈఓ ధర్మ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రమేయం ఉందని పేర్కొన్నారు. టిటిడి విజిలెన్స్ అధికారులు రవికుమార్ డాలర్స్ దొంగతనం చేశాడని పట్టుకోవడం జరిగింది. ఈ వ్యవహారం బయట రావడంతో రవికుమార్ తో మధ్యస్థం చేసి అతని ఆస్తులలో తక్కువ విలువ చేసే వాటిని శ్రీవారికి రాసిస్తూ, ఎక్కువ విలువయిన ఆస్తులను పై ముగ్గురు వ్యక్తులు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. అతను ప్రతిరోజూ పరాకామని లో దొంగలించే వీడియోలను సైతం అధికారులు డిలీట్ చేశారన్నారు. పోలీస్ పెద్దల ఒత్తిడితో గుట్టుచప్పుడు కాకుండా ఈ కేసు ను లోక్ అదాలత్ లో పరిష్కరించుకున్నారు. హైకోర్టు ఆదేశాలతో ఈ కేసును తిరిగి సిబి సిఐడి విచారణ ప్రారంభించింది అన్నారు. తిరుమలలో భక్తులు మరిచిపోయి వెళ్లిపోయిన వస్తువులు నగదు, ఆభరణాలు, సెల్ఫోన్లు, చార్జర్లు, వాచీలు ఇతర విలువైన వస్తువులను కూడా అప్పటి అధికారులు శ్రీవారి హుండీకి సమర్పించకుండా గుట్టు చప్పుడు కాకుండా పంచుకున్నారని వివరించారు.

ఈ కేసును వీలైనంత త్వరగా దర్యాప్తు చేసి అసలు దోస్తులను కఠినంగా శిక్షించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.

# ద్విచక్ర వాహన దొంగ అరెస్ట్ 5 ఐదు లక్షల విలువ గల 4 నాలుగు దీ చక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్న పోలీస్ సిబ్బంది

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



గోనెగండ్ల సెప్టెంబర్ 20 శనివారం కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ. విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లో(sdpo) ఎన్ భార్గవి మరివాడ గారి ఆధ్వర్యంలో గోనెగండ్ల యుపి.ఎస్ .సిఐ ఓ. విజయభాస్కర్ మరియు సిబ్బంది 5 ఐదు లక్షల విలువ గల. 4.నాలుగు ద్విచక్ర వాహనాలు. దొంగలించిన నిందితున్ని అరెస్టు చేశారు వివరాల్లో వెళితే. ఉప్పరి వీరేష్ వయసు 23 సంవత్సరాలు తండ్రి పేరు యుగంధర్ లేట్ పోలకల్ గ్రామం సి.బెలగల్ మండలం, కర్నూలు జిల్లా నిందితుని నుండి స్వాధీనం చేసుకున్న మోటార్ సైకిల్ ను వివరాలు. ఏపీ .39. ఎన్ ఎ 5026.-హీరో స్ప్లెండర్ ప్లస్ ఏపీ-39hd .8213-హొండా ఎస్పి 125 సిసి .%Ap 39 Hs %2431. హొండా యూనికాన్ %రాజూ-39రాతీ%-7341 బజాజ్ పల్సర్ఫిర్యాదుదారుల పేరు గొల్ల శేఖర్ 6.5. 2025 తేదీన. మరియు చంద్రశేఖర్ 26 .9 .2024న. గోనెగండ్ల గ్రామం నందు శ్రీ చింతల ముని నల్ల రెడ్డి గుడికి తమ మోటార్ సైకిల్ పై వచ్చే బైక్లను గుడి ముందు ఆపగా గుర్తు తెలియని దొంగలు తమ మోటార్ సైకిల్ దొంగతనం చేసినారని ఫిర్యాదు ఇవ్వగా దానిపై కేసు నమోదు చేసుకుని రెండు కేసులో దర్యాప్తులో భాగంగా ఈ దినం. తేదీ .9 .2025 తేదీన ఉదయం 9 గంటల సమయంలో తెలిపిన కేసులలో ముద్దాయిని గోనెగండ్ల గ్రామం ఊరి బయటనే గాజులదిన్నె ప్రాజెక్టు క్రాస్ రోడ్డు దగ్గర అరెస్టు చేసి అతని వద్ద నుండి 5 లక్షల విలువ చేసే 4 నాలుగు మోటర్ సైకిల్లు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ ఓ.విజయ భాస్కర్ విలేకరు ప్రకటనలో తెలియజేశారు నిందితుడు జెసిబి డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం కొనసాగించేవాడని ఇతనికి మద్యం పేకాట జూదం తదితర చెడు అలవాట్లు కు బానిసాయి కూలి పనులు నుండి వచ్చే ఆదాయం తన జల్షకు సరిపోదని ముద్దాయి ఎలాగైనా సులువుగా డబ్బులు సంపాదించాలని మోటార్ సైకిల్ దొంగలించటం మొదలుపెట్టాడని దొంగలించిన వాహనాలతో వచ్చిన డబ్బును తన జల్సాలకు . ఖర్చు చేసేవాడని గోనెగండ్ల సీఐ ఓ. విజయ భాస్కర్ విలేకరులతో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో. ఎన్ టి కుమార్ పిసి కార్తీ. హెచ్ సి యు . దేవరాజు .మద్దిలేటి కృష్ణ నాయక్. మహేంద్ర లను డీఎస్పీ మేడం . అభినందనలు తెలిపారు .క్రైమ్ న్యూస్ తప్పకుండా ప్రింట్ రావాలి సార్

# పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం: మండల ప్రత్యేక అధికారి రమణారెడ్డి

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ సెప్టెంబర్ 20**



పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ, ఆరోగ్యకరమైన జీవనం గడపవచ్చని మండల ప్రత్యేక అధికారి రమణారెడ్డి అన్నారు. శనివారం సి.బెళగల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. సర్పంచ్ పాండురంగన్న ఆధ్వర్యంలో సి.బెళగల్ మండల కేంద్రంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర ర్యాలీ నిర్వహించారు. సి.బెళగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మండల ప్రత్యేక అధికారి రమణారెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత తోనే ప్రజలు సంపూర్ణ , ఆరోగ్యకరమైన జీవనాన్ని కొనసాగించవచ్చని తెలిపారు. ప్రజలు సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించడం కోసం ప్రతి ఒక్కరు ఒక్క మొక్క నాటి, దాని పెంచే బాధ్యత తీసుకోవాలని అన్నారు. అనంతరం పాఠశాల ఆవరణంలో విద్యార్థులతో కలిసి పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతూ, దేశంలో అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమం నిర్వహిస్తోందని తెలిపారు. ప్రజలందర సహకారంతో సి.బెళగల్ మండలాన్ని స్వచ్ఛ, ఆరోగ్యకరమైన మండలంగా తీర్చిదిద్దాలని, అందుకుటీ ప్రతి ఒక్కరూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములై ఉండాలని తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాల నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రమణారెడ్డి, ఎంఈఓ జ్యోతి, మండల పరిపాలన అధికారి శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి శ్యామలమ్మ, హెచ్ఎం నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లి రైతుల కన్నీళ్లు తుడిచినా చంద్రన్న



ఎమ్మిగనూరు శాసనసభ్యులు మరియు PAC సభ్యులు గౌ. డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ"కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటోంది. ముఖ్యంగా ఉల్లిపాయ ధరల పతనంతో ఇబ్బందులు పడుతున్న రైతులకు ప్రభుత్వం పెద్ద శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో ఉల్లి పంట పండించిన ప్రతి రైతుకు హెక్టారుకు రూ. 50,000 ఆర్థిక సాయం అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కర్నూలు జిల్లాలోనే ఖరీఫ్ సీజన్‌లో 45,278 ఎకరాల్లో సాగు చేసిన ఉల్లిపాయ పంటకు ఈ ఆర్థిక సాయం ద్వారా 24,218 మంది రైతులు లబ్ధిపొందనున్నారు.ఎన్నికల ముందు రైతులకు ఏడాదికి రూ. 20 వేల పెట్టుబడి సాయం ఇస్తామని చెప్పినట్లుగానే, ఇప్పటికే మొదటి విడతలో రూ.7 వేల రూపాయలు జమ చేయడం జరిగింది. దీని కోసం ప్రభుత్వం రూ. 3,700 కోట్లు ఖర్చు చేసింది. అంతేకాకుండా ఉల్లి రైతులకు అండగా నిలబడేందుకు కిలో రూ.12 చొప్పున కొనుగోలు ప్రారంభించడం జరిగింది. ఇది రైతు శ్రమకు గౌరవం ఇచ్చే చర్య."జగన్ రెడ్డి పాలనలో మాత్రం రైతులు తీవ్రంగా నష్టపోయారు. 2019 నుంచి 2024 మధ్య అనేకసార్లు ఉల్లిపాయ ధరలు కిలోకు రూ. 2%-%4 వరకు పడిపోవడంతో రైతులు రోడ్డెక్కిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా 2023 డిసెంబర్ నుంచి 2024 మార్చి మధ్యలో ఉల్లిపాయ ధరలు దాదాపు 40% వరకు పడిపోయాయి. ఆ సమయంలో ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోలేదు.""కానీ కూటమి ప్రభుత్వం మాత్రం మాటల్లో కాదు చేతల్లో చూపిస్తుంది. రైతుల శ్రమకు గౌరవం ఇచ్చి, వారికీ న్యాయమైన ధరలు రావడానికి కృషి చేస్తోంది. రైతు అన్నదాతను కాపాడడం కూటమి ప్రభుత్వ ధ్యేయం" అని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు స్పష్టం చేశారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన భోజనం అందించడంతో పాటు అర్థమయ్యే రీతిలో పాఠాలు చెప్పాలి

**కర్నూలు, సెప్టెంబర్ 20:-**



విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన భోజనం అందించడంతో పాటు అర్థమయ్యే రీతిలో పాఠాలు చెప్పాలని కలెక్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ ను ఆదేశించారు..శనివారం కృష్ణగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, సచివాలయంను కలెక్టర్ తనిఖీ చేశారు..ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలను తనిఖీ చేస్తూ ఎంతమంది విద్యార్థులు ఉన్నారు?? ఈరోజు ఎంత మంది వచ్చారు?? అనే వివరాలను కలెక్టర్ హెడ్ మాస్టర్ ను అడిగి తెలుసుకున్నారు... విద్యార్థుల తల్లి తండ్రులు వలసలు వెళ్తున్న సమయంలో పిల్లలను కూడా వారితో తీసుకొని వెళ్తే మీరు విద్యార్థుల తల్లి తండ్రుల వద్దకు వెళ్ళి పిల్లవాడిని ఆ విధంగా పిల్చుకొని వెళ్తే చదువు దెబ్బతింటుందని, చదువుకుంటే మంచి స్థానంలో ఉంటారు అని అవగాహన కల్పించాలని కలెక్టర్ హెడ్ మాస్టర్ ను ఆదేశించారు... వంట గదిని పరిశీలిస్తూ ఈరోజు ఏ భోజనం చేశారు ?? మెనూ ప్రకారమే భోజనం చేస్తున్నారా?? అని కలెక్టర్ వంట సిబ్బందిని ఆరా తీశారు ... కలెక్టర్ స్వయంగా వండిన అన్నం, స్వీట్ పొంగల్ రుచి చూసి మరింత ఉడికించాలని కలెక్టర్ వంట సిబ్బందిని ఆదేశించారు..... విద్యార్థుల తల్లి తండ్రులతో కలెక్టర్ మాట్లాడుతూ ఇక్కడ ఉపాధ్యాయులు ప్రతిరోజు పాఠశాలకు వస్తున్నారా ?? పిల్లలకు ఏ విధంగా పాఠాలు చెబుతున్నారు?? ఏమైనా సమస్యలు ఉన్నాయా ?? అని కలెక్టర్ విద్యార్థుల తల్లి తండ్రులను అడిగి తెలుసుకున్నారు.. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠాలు ఏ విధంగా చెబుతున్నారు??? అర్థమయ్యే రీతిలో చెబుతున్నారా?? బాగా చదువుకొని జీవితంలో మీరు పెట్టుకున్న లక్ష్యాలను చేరుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.. సీజనల్ వ్యాధులు రాకుండా ఫాగింగ్ చేయించండిఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ సోర్స్ మొదలు నుండి టైల్ ఎండ్ వరకు క్లోరినేషన్ పరీక్షలు తప్పకుండా చేయాలి..కలెక్టర్ సచివాలయాన్ని తనిఖీ చేస్తూ సచివాలయం లో ఉన్న సిబ్బంది గురించి అడిగి తెలుసుకున్నారు. సచివాలయం ద్వారా ప్రజలకు ఎలాంటి సేవలు అందిస్తున్నారు అని ఆరా తీశారు... ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదులు వస్తున్నాయని కలెక్టర్ పంచాయతీ కార్యదర్శి ని ఆరా తీశారు... నీటి సమస్య ఏమైనా ఉందా? అని అడిగారు. ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ సోర్స్ మొదలు నుండి టైల్ ఎండ్ వరకు క్లోరినేషన్ పరీక్షలు తప్పకుండా చేయాలన్నారు.. వాటర్ సోర్స్ వద్ద బ్లీచింగ్ చేయాలని, సీజనల్ వ్యాధులు రాకుండా ఫాగింగ్ ఆపరేషన్ చేయాలని కలెక్టర్ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.. రోడ్లు వేసే సమయంలోనే డ్రెయిన్లు కూడా వేసే విధంగా ప్రణాళిక తయారు చేసుకోవాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ను ఆదేశించారు.. త్రాగునీటి పైప్ లైన్ చెక్ చేసి, ఒకవేళ ఏమైనా మరమ్మతులు ఉంటే చేయించాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ని ఆదేశించారు.. ఇంటింటినుండి చెత్త సేకరణ పనులు ఖచ్చితంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పంచాయతీ సెక్రటరీ నీ ఆదేశించారు... ప్రతి ఇంటిలో చెత్తను తడి, పొడి చెత్తలుగా విభజించి పెట్టుకునే విధంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ సర్పంచ్ కి సూచించారు.. ఈ క్రాప్ బుకింగ్ ఎంత వరకు చేశారని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు...కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి ఐసిడిఎస్ పిడి విజయ, డిఆర్డిఏ పిడి రమణ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, డిపిఓ భాస్కర్, తహసిల్దార్ ప్రకాష్, ఎమ్ఈఓ సునంద, మైఖేల్, హెడ్ మాస్టర్ శేఖర్, సర్పంచ్ వరలక్ష్మి, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ నబీ సాయబ్, జడ్పీటీసీ సుభాషిని, తదితరులు పాల్గొన్నారు ..

# అక్రమ మార్గాల్లో నడిపిస్తున్న నలంద బీఈడి కాలేజ్ ను సీజ్ చేయాలి

**కర్నూల్ఉత్తేజిత న్యూస్ సెప్టెంబర్ 20**



లోనే రాయలసీమ యూనివర్సిటీలో విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో వైస్ ఛాన్స్ లర్ వెంకట బసవరాజు కు వినతి పత్రం ఇవ్వడం ఈ సందర్భంగా విద్యార్థి సంఘం జేఏసీ నాయకులు ఉదయ్ శేఖర్ ఖాజా అఫ్రిది రఘు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఎమ్మిగనూరు లో ఉన్న నలంద బీఈడీ కాలేజీ ఇతర రాష్ట్రాల విద్యార్థులకు బిఈడి సీట్లను లక్షలాది రూపాయలకు అమ్ముతూ ఉపాధ్యాయ విద్యను వ్యాపారంగా మార్చిందని బీఈడీ సర్టిఫికెట్లను అంగడి సరకుల అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు బీఈడీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు బ్లాక్ టీచింగ్ చేయకుండా నే చేసినట్టు అధికారులు కీ ముడుపులు ఇచ్చి సర్టిఫికెట్స్ పొందుతున్నారు అని కనీసం బోధించడానికి ఒక్క లెక్చరర్ లేకుండా దూరవిద్య కేంద్రాలుగా మార్చారని అన్నారు కేవలం కాలేజీ ఫీజులు రికార్డ్ ఫీజులు అటెండెన్స్ ఫీజులు ల్యాబ్ ఫీజుల పేరుతో దోచుకోవడం తప్ప ఉపాధ్యాయ విద్యని కేవలం వ్యాపారంగా మాత్రమే మారిస్తే బావి తరాలకు నాణ్యమైన విద్య ఎలా అందుతుందని వారు ప్రశ్నించారు ఇకనైనా యూనివర్సిటీ అధికారులు స్పందించి ఈ విద్య దోపిడీని ఆపకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలో చేపడతామని హెచ్చరించారు. అనంతరం వీసీ వెంకట బసవరాజు గారు సానుకూలంగా స్పందించి త్వరలో నలంద బిఈడి కళాశాల పై చర్యలు తీసుకుంటాము అని హామీ ఇచ్చారు.

# బేతంచెర్ల లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం



**బేతంచెర్ల : ఉత్తేజిత ప్రతినిధి :**

మన చుట్టూ ఉండే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే అందరూ ఆరోగ్యంగా ఉంటారని మండల ప్రత్యేక అధికారి బసిరునిషా బేగం,నగర పంచాయతీ కమిషనర్ హరిప్రసాద్,ఎంపీడీవో ఫజల్ రహిమాన్,లు అన్నారు.శనివారం బేతంచర్ల పట్టణంలోని నగర పంచాయతీ సిబ్బంది పొదుపు మహిళలు ఆశ వర్కర్లు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమల కొట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారు తెలిపారు.అంతరం ప్రభుత్వ వైద్యశాల అలాగే మండల పరిషత్ కార్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# టీటీడీకి ఎలక్ట్రిక్ స్కూటర్ విరాళం

**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్ 20**

హైదరాబాద్ కు చెందిన బిగాస్ ఆటో ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ శనివారం రూ.1.10 లక్షలు విలువైన బిగాస్ ఎలక్ట్రిక్ స్కూటర్‌ను టీటీడీకి విరాళంగా అందించింది.ఈ మేరకు శ్రీవారి ఆలయం ఎదుట ఏఈవో శ్రీ మోహన్ రాజుకు ఆ సంస్థ ఆర్ఎస్ఎం కె.రామారావు స్కూటర్ తాళాలు అందించారు.

# బండి జయరాజు కుటుంబాన్ని పరామర్శించిన మాండ్ర, గిత్త....

మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బండి భాగ్యమ్మ మృతి తీరని లోటు.... మాండ్ర.

**నందికొట్కూర్, ఉత్తేజిత ప్రతినిధి సెప్టెంబర్ 20 -:**



నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు బండి జయరాజు మాతృమూర్తి బండి భాగ్యమ్మ మృతి కుటుంబానికి తీరనిలోటని నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూర్ నియోజకవర్గం శాసనసభ్యులు గిత్త జయసూర్య లు అన్నారు. శనివారం పగి డ్యాల మండలంలోని బండి జయరాజ్ స్వగ్రామైన నెహ్రూ నగర్ లో ని ఆయన ఇంటి కి వెళ్లి ఇటీవల మృతి చెందిన బండి భాగ్యమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. బండి భాగ్యమ్మ కుటుంబ ఎదుగుదలలో ఎంతో కృషి చేశారని వారు అన్నారు. బండి భాగ్యమ్మ సేవలు టిడిపి పార్టీ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడ్డాయి అన్నారు. ఆమె లేని లోటు కుటుంబానికి తీర్చలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ ఆరోగ్యం ఇది ప్రధానమంత్రి గారి లక్ష్యం..

**ప్రధానమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని**

**సేవ పట్వాడ్క్ కార్యక్రమంలో భాగంగా**

**ఎమ్మిగనూరు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం....**

**ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న కూటమి నాయకులు**

**పందికోన ఈరన్న తెలుగుదేశం పార్టీ నాయకులు**



**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు సెప్టెంబర్ 20 శనివారం దేశంలో విప్లవాత్మక సంస్కర్ణ పథకాల ఆద్యుడు బడుగు బలహీన వర్గాల సంక్షేమ పథకాల సృష్టికర్త దేశ ప్రజలు మెచ్చిన నాయకుడు శ్రీ నరేంద్ర దామోదర్ దాస్ మోడీ ప్రధానమంత్రి జన్మదినం ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ రెండవ తేదీ గాంధీ జయంతి వరకు సేవ పట్వాడ్క్ పేరుతో పలు సేవా కార్యక్రమాలలో భాగంగా ఎమ్మిగనూరు నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు తోగట నరసింహులు , జట్టప్ప ,శివ, వీరేష్ , వెంకటేష్,ఈరన్న గౌడ్ మరియు కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.. ఈ వైద్య శిబిరంలో బడుగు బలహీన వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున గుండెకు సంబంధించిన ఉచిత వైద్య పరీక్షలు ఈసీజీ షుగర్ బిపి సంబంధించిన కిమ్స్ డాక్టర్లు ఆధ్వర్యంలో ప్రజలకు ఈ వైద్య సౌకర్యాలను వినియోగించుకోవడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కూటమి తెలుగుదేశం పార్టీ నాయకులైన పందికోన ఈరన్న మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ సేవా కార్యక్రమాలతో ప్రధానమంత్రి మోడీ గారి పేరు మరింత వన్నెతెచ్చే విధంగా పేద ప్రజలకు ఉచిత వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలతో మరియు శ్రీ నరేంద్ర మోడీ గారి బిజెపి ప్రభుత్వం సంక్షేమ పథకాలను మరియు మోడీ గారి ఆశయాలను ఎమ్మిగనూరు నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు కో -కన్వీనర్ తొగట నరసింహులు, పట్టణ ప్రధాన కార్యదర్శి శివ, పట్టణా అధ్యక్షుడు జట్టప్ప అన్న , మూడో వార్డు కో కన్వీనర్ వీరేష్ అన్న, మండల అధ్యక్షులు వెంకటేష్ ,ఈరన్న గౌడ్ వీరందరి సమిష్టి కృషితో ఎమ్మిగనూరు భారతీయ జనతా పార్టీ ముందుకు దూసుకుపోతున్నారు అని అన్నారు.. ఈ కార్యక్రమంలో వాల్మీకి గిడ్డయ్య తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. అందరికి ఆరోగ్యం ఇది ప్రధానమంత్రి గారి లక్ష్యం..ప్రధానమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని సేవ పట్వాడ్క్ కార్యక్రమంలో భాగంగాఎమ్మిగనూరు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం....ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న కూటమి నాయకులు.

# దళిత,బహుజన JAC - కమిటి వారికి చందాలు ఇవ్వొద్దు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు సెప్టెంబర్ 20 శనివారం నియోజకవర్గ ప్రజలకు, అధికారులకు, వ్యాపార వర్గాలకు, హాస్పిటల్స్, కాలేజీల యాజమాన్యాలకు తెలియజేయడమేమనగా ఎస్సీలకు డా.బి.ఆర్. అంబేద్కర్ భవన్ పేరుతో కమ్యూనిటీ హాల్ నిర్మించడానికి ప్రభుత్వం స్థలం కేటాయించింది. ఎమ్మిగనూరు డా.బి.ఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటి వారు స్థలం సాధించుటకు కృషి చేసి ఉన్నారు. అయితే మంత్రాలయం నియోజవర్గంనకు చెందిన కొందరు దళిత నాయకులు లిదళిత, బహుజన జేఏసీ పేరుతో వారి ఉనికి కోసం అంబేద్కర్ భవన నిర్మాణానికి పోరాటం చేస్తామని, నిర్మిస్తామని ఫేక్ ఉద్యమాలు చేస్తూ... చందాలు వసూలు చేస్తున్నారని తెలిసింది. ఢిల్లీకి వెళ్లాలని హాస్పిటల్స్ యాజమాన్యాల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బి.వి.జయ నాగేశ్వర రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారి సహకారంతో అంబేద్కర్ భవన నిర్మాణానికి రూపకల్పన చేయడానికి సిద్ధంగా ఉన్నారు. కావున ఈ ప్రకటనను గమనించి దళిత, బహుజన జేఏసీ వారికి చందాలు ఇవ్వవద్దని మనవి చేస్తున్నాను.నమస్కారములతో..!- హాలహర్వి దావీదు.
మార్కెట్ యార్డ్ డైరెక్టర్, టిడిపి ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు, ఎమ్మిగనూరు.

# శివన్న నగర్ నాగప్పలకట్ట వీధి నందు విద్యుత్తు వైర్లు పూర్తిగా ప్రజలకు ప్రమాదం అంచున ఉన్నాయి నిర్లక్ష్యం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**



. ఎమ్మిగనూరు సెప్టెంబర్ 20 శనివారం స్థానిక సంస్థలపై సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ నాయకులు బి రాముడు కే కృష్ణ కే లక్ష్మన్న మాట్లాడుతూ శివుని నగర్ నందు పేదలైన చేనేత కార్మికులకు మౌలిక సమస్యల పరిష్కరించడం లేదని తెలిపారు ఈ సందర్భంగా వీరి దృష్టికి నాగప్పలకట్ట ప్రాంతంలో ఎల్లమ్మ గుడి పక్కన విద్యుత్తు వైర్లు ప్రజలకు పూర్తిగా ప్రమాదం అంచున ఉన్నాయని అలాగే ప్రకృతి వైపరీత్యాలకు షార్ట్ సర్క్యూట్ అవుతుందని తెలిపారు శివన్న నగర్ విద్యుత్తు లైన్మెన్ చొరవ తీసుకొని తక్షణమే చాలా పూర్తిగా వైర్లు కిందికి వచ్చిన వాటిని సరైన పద్ధతిలో లాగించుకొని మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు చేనేత కార్మికులు అత్యధిక సంఖ్యలో ఉన్న ప్రాంతంలో పాలకులు అధికారులు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని తెలిపారు ఈ విద్యుత్ వైర్ల వల్ల ప్రజలకు హాని జరిగితే విద్యుత్ అధికారులు బాధ్యత వహించాలని సిపిఎం నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక చేనేత కార్మికులు వెంకటేశులు శీను పాల్గొన్నారు

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు సెప్టెంబర్ 20 శనివారం
లిగౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా దేశ వ్యాప్తంగా ప్రారంభించిన సేవా పక్వాడ్ 2025 కార్యక్రమంలో భాగంగారాష్ట్రపార్టీ సూచన మేరకు కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ గారి ఆదేశాల మేరకు ఈరోజు ఎమ్మిగనూరులో 3వ వార్డు, ముగతిపేట శ్రీ వాణి విద్యాలయం నందు మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారి జన్మదిన వేడుకలలో భాగంగా ఎమ్మిగనూరు పట్టణ కమిటీ, 126 బూత్ అధ్యక్షులు గనప వీరేష్ ఆధ్వర్యంలో కర్నూల్ కిమ్స్ హాస్పిటల్ యాజమాన్యం సహకారంతో డాక్టర్ గణప మహేష్ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేష్ మాట్లాడుతూ పేద ప్రజలు ఎంతోమంది మెరుగైన వైద్య పరీక్షలు నిర్వహించాలంటే చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని కుటుంబ ఆర్థిక పరిస్థితి దృశ్య తన యొక్క ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాడు .కావున ఈరోజు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో సుమారుగా 174 మంది పేద ప్రజలు షుగర్, బిపి,ఈసీజీ, టుడికో మొదలగు పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలు ద్వారా వారి యొక్క హెల్త్ కండిషన్ గురించి డాక్టర్ వివరించి ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో (పట్టణ అధ్యక్షులు) కోరిశెట్టి జట్టప్ప , తొగుట నరసింహులు , (ఎమ్మిగనూరు నియోజకవర్గ కో కన్వీనర్, )పార్లపల్లి వెంకటేష్ (మండల అధ్యక్షులు,) జగ్గాపురం చిన్న ఈరన్న (బిజెపి సీనియర్ నాయకులు), ఘనప వీరేష్ (3వ వార్డు అధ్యక్షుడు,) గురజాల అయ్యప్ప రెడ్డి (రాష్ట్ర కార్యవర్గ సభ్యులు), పట్టణ మహిళా (సీనియర్ నాయకులు) రాజేశ్వరి (పట్టణ ప్రధాన కార్యదర్శి) చేనేత శివ, (పట్టణ ఓబిసి అధ్యక్షులు) బండ రవి సీనియర్ నాయకులు నరేంద్ర, ఈరన్న గౌడ్,ఈరన్న, ఉప్పర భాస్కర్, కనికే వీరేష్, సంజీవులు, రమణ,కనికే వీరేష్,సంజీవులు, శిశుమందిర్
పాఠశాల కార్యదర్శి తిరుమల రావు, ప్రధానోపాధ్యాయులు బాలప్ప , మహిళా కార్యకర్తలు లక్ష్మీ, జ్యోతి కుమారి, జేరుబండ జ్యోతి, రోజా, శాంతి, వీరేశు, రఘు, కార్యకర్తలు పాల్గొన్నారు

# అన్ని దానాల కంటే రక్తదానం గొప్పది

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



గోనెగండ్ల సెప్టెంబర్ 20 శనివారం మండల పరిధిలోని పెద్ద మర్రి వీడు గ్రామం
సమాజంలో అన్ని దానాల కంటే రక్తదానం గొప్పది అని టిడిపి నాయకులు, డా.బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న పేర్కొన్నారు. శనివారం గోనెగండ్ల మండలం, పెద్ద మర్రి వీడు గ్రామంలో "పెద్ద మర్రి వీడు యూత్ స్వచ్ఛంద సేవా సమితి" ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ రక్తదాన శిబిరం కార్యక్రమానికి ఆస్పరి సీఐ గంగాధర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రక్తదాన శిబిరాన్ని కర్నూలు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ బ్లడ్ క్యాంప్ సెంటర్ వారు సేకరించారు.ఈ సందర్భంగా కదిరికోట ఆదెన్న మాట్లాడుతూ... అన్నదానం చేస్తే ఓ పూట ఆకలి తీర్చొచ్చు, విద్యా దానం చేస్తే జ్ఞానం పంచొచ్చు, అదే రక్తదానం చేస్తే ప్రాణదాతలు కావొచ్చు అని యువతకు సందేశం ఇచ్చారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా యువత పచ్చదనం- పరిశుభ్రత, గ్రంథాలయాలు ఏర్పాటు, క్రీడా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ వంటి సేవా కార్యక్రమాలకు రాజకీయాల కతీతంగా పూనుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు యువతకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. యువత వివేకానంద స్వామి బాటలో పయనిస్తూ... నవ సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని కోరారు. రక్తదాన శిబిరంలో సీఐ గంగాధర్ సచివాలయం సెక్రటరీ వీరేశ్ స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరసన్న ఆచారి, పంచాయతీ సెక్రెటరీ వీరేష్, ఎం.జి.9 మీడియా అధినేత గౌస్,పెద్ద మర్రివీడు యూత్ స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు లింగయ్య, విజయ్, నాగరాజు, నరసింహ,ప్రకాష్, రాజేష్, మల్లికార్జున, శాంతిరాజు, లాజర్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం పై ప్రతి ఒక్కరూ అవగాహనతో ఉండాలి.

**పచ్చదనం - పరిశుభ్రత అందరి బాధ్యత.**

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్ 20**



. పారిశుద్ధ్యంపై ప్రతి ఒక్కరూ అవగాహనతో ఉండి, పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ప్రజలకు పిలుపునిచ్చారు. స్వచ్ఛత హి సేవ, స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర లో భాగంగా మూడవ శనివారం హెూమ్ కంపోస్టింగ్ పై మెప్మా కార్యాలయంలో ఆర్.పి.లకు అవగాహన కల్పించి ఎరువులు, మొక్కలను కమిషనర్ ఎన్.మౌర్య పంపిణీ చేశారు. గొల్లవానిగుంట వద్దనున్న తొండమాన్ చక్రవర్తి మార్గంలో శాప్ చైర్మన్ రవినాయుడు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, టిటిడి బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, రాష్ట్ర అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వూకా విజయ్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ మెంబర్ కుమారమ్మ, రజక సంఘం డైరెక్టర్ కరాటే చంద్ర తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో భాగంగా రెండు వారాల పాటు పారిశుద్ధ్యంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. 5వేల మొక్కలు పంపిణీ చేస్తున్నామని, వాటినిన్నటడమే కాదు వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మీదేనని తెలిపారు. అన్ని మొక్కలకు జియో టాగింగ్ చేస్తామని అన్నారు. తడి, పొడి చెత్త వేరు చేసి ఇచ్చే విధానం, హెూమ్ కంపోస్టింగ్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ప్రాణాలకు ముప్పుగా మారుతున్న సింగిల్ యూస్ ప్లాస్టిక్ నియంత్రించి తిరుపతిని ప్లాస్టిక్ ఫ్రీ సిటీ గా మార్చేందుకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. డిగ్రెడబుల్ కవర్లలోనే మీకు సేంద్రీయ ఎరువులు అందజేస్తున్నామని తెలిపారు. శాప్ చైర్మన్ రవినాయుడు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, టిటిడి బోర్డు మెంబర్ భానుప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పచ్చదనం - పరిశుభ్రతపై చేస్తున్న ప్రచారం గొప్పగా ఉందన్నారు. ఆధునిక కాలంలో అన్ని కాలుష్యం అయ్యి, అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. పచ్చదనం పెంచేందుకు రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. ప్రజల ప్రాణాలకు పెనుముప్పుగా మారుతున్న ప్లాస్టిక్ నియంత్రణకు అందరూ నడుబిగించి ముందుకు సాగాలని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పెరటి మొక్కలు అయిన వంకాయ, మిరప, టమోటో వంటి మొక్కలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, డీసీపీ ఖాన్, ఏసిపిలు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఫీజులు వసులు చేస్తున్న న్యూ గౌతమ్ విద్యానికేతన్ స్కూల్ మీద చర్యలు తీసుకోవాలి

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



గూడూరు సెప్టెంబర్ 20 శనివారం మండలం K.నాగలాపురం గ్రామం లో ఉన్న న్యూ గౌతమ్ విద్యానికేతన్ స్కూల్ లో అధిక ఫీజులు వసులు చేస్తూ, సరైన మౌలిక వసతులు కూడా కల్పించకుండా స్కూల్ ని నిర్వహిస్తున్న గౌతమ్ స్కూల్ మీద కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ ఆఫ్రిది, ఆర్ యూ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్ లు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కూల్ లో ప్రభుత్వం నిబంధనలు వ్యతిరేకంగా బుక్స్, యూనిఫామ్, షూస్, టై, బెల్ట్ తదితరులు వస్తువులను అధిక ధరలు కి విక్రస్తున్నారు అని, ఈ స్కూల్ కి చెందిన స్కూల్ బస్సులు సరైన ఫిట్నెస్ కూడా లేకుండా తిరుగుతున్నవి అని తెలిపారు, విద్యార్థుల ని స్కూల్ బస్సులో సంతలో పశులను ఎక్కించినట్లు ఎక్కించి విద్యార్థుల ప్రాణలతో చెలగాటం ఆడుతున్నారు అని తెలిపారు, ఈ స్కూల్ బిల్డింగ్ %+%o1 ఉండగా దానికి ఎటువంటి ఫైర్ కీ సంబందించిన ఫుల్ పైప్ ని ఏర్పాటు చేయలేదు, కేవలం ఫైర్ కిట్స్ మాత్రమే ఉన్నాయ్ అని, వర్షం పడితే స్కూల్ లో నీరు ఆగుతుంది దాని వాళ్ళ విద్యార్థుల స్కూల్ లో ఆడుకోలేక ఇబ్బంది పడుతున్నారు అని వారు అన్నారు.విద్యావ్యవస్థ ని వ్యాపార వ్యవస్థ గా మార్చిన ఇలాంటి గౌతమ్ స్కూల్ పై విచారణ జరిపి స్కూల్ గుర్తింపు ని రద్దు చెయ్యాలి అని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తాము అని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో నాయకులు కలం, నవీన్, నరసింహ నాయుడు తదితరులు పాల్గొన్నారు

# గెలివి వేంకటేశ్వర విద్యాలయం సిల్వర్ జూబిలీ లోగో ఆవిష్కరణ




ది గెలివి వేంకటేశ్వర విద్యాలయం తన స్థాపనకు 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని సిల్వర్ జూబిలీ వేడుకల దిశగా అడుగుపెట్టింది. ఈ ప్రత్యేక సందర్భాన్ని గుర్తిస్తూ "Roots to Wings□' అనే థీమ్‌తో ప్రత్యేక లోగో రూపొందించబడింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థుల కోసం నిర్వహించిన లోగో డిజైన్ పోటీలో ఉత్తమ లోగోను ఘనంగా ఆవిష్కరించారు.జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియ గారు కలెక్టర్ కార్యాలయంలో ఈ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డా. గెలివి సహదేవుడు గారు, గెలివి రామక్రిష్ణ గారు,గెలివి శరత్ గారు,పాఠశాల మేనేజ్‌మెంట్ నుండి గెలివి శ్రీకాంత్ గారు, గెలివి వశిష్ఠ గారు, శ్రీమతి శుభ శ్రీ,ప్రిన్సిపాల్ నోబుల్ మాథ్యూ గారు, కోఆర్డినేటర్లు అమల, మౌనిక, SPL వసంత్ కుమార్, ASPL ఉమైజా అఫియా తదితరులు పాల్గొన్నారు.కలెక్టర్ గారు పోటీలో పాల్గొన్నవారిని అభినందిస్తూ, ది గెలివి వేంకటేశ్వర విద్యాలయానికి సిల్వర్ జూబిలీ సంవత్సర శుభారంభం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.


# డీకే శివకుమార్‌కు మంత్రి లోకేష్ ఘాటు రిప్లై..

## ఒక్క ట్వీట్‌తో రచ్చ, రచ్చ.. 'బ్లాక్'మెయిల్ చుట్టూ రాజకీయం

ఆంధ్రప్రదేశ్: పెట్టుబడులు తీసుకొచ్చే పనిలో ఉన్న నారా లోకేష్ .. రెండు రోజుల క్రితమే లండన్ పర్యటనకు వెళ్లొచ్చారు. రాష్ట్రానికి పెట్టుబడులు, ఐటీ కంపెనీలను తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం బెంగళూరులో ఓ కంపెనీ సీఈవో ఎక్స్ (ట్విట్టర్) వేదికగా తన సమస్యను చెబుతూ ట్వీట్ చేశారు. వెంటనే స్పందించిన మంత్రి లోకేష్ విశాఖపట్నం వచ్చేయమంటూ ఆఫర్ ఇచ్చారు. అయితే బెంగళూరులో 'బ్లాక్‌బక్' అనే కంపెనీ సీఈవో రాజేశ్ యాబాజీ చేసిన ట్వీట్ ఇప్పుడు దుమారం రేపుతోంది. నారా లోకేష్ రిప్లై తర్వాత కర్ణాటక, ఏపీలో చర్చనీయాంశమైంది. బెంగళూరులో వర్షాలు, రోడ్ల వ్యవహారంపై జాతీయస్థాయిలో చర్చ జరుగుతోంది. ఈ అంశంపై కర్ణాటక డిప్యూట సీఎం డీకే శివకుమార్ స్పందించగా.. మంత్రి నారా లోకేష్ మరోసారి చేసిన ట్వీట్ ఆసక్తికరంగా మారింది.

బెంగళూరు కంపెనీ సీఈవో రాజేశ్ యాబాజీ చేసిన పోస్ట్‌పై కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కర్ణాటక ప్రభుత్వం ఇటువంటి బెదిరింపులకు, బ్లాక్‌మెయిల్‌లను పట్టించుకోదంటూ కామెంట్ చేశారు.





బెంగళూరులో ప్రపంచస్థాయి సంస్థలు ఉన్నాయని.. ఇప్పటికే తమ ప్రభుత్వం రూ.1100 కోట్లతో రోడ్ల మరమ్మతులు చేపట్టిందన్నారు. బెంగళూరులో గుంతలు పూడ్చటానికి, రోడ్ల మరమ్మతులు పూర్తి చేసేందుకు నవంబర్ వరకు డెడ్‌లైన్ విధించామన్నారు. అయితే డీకే శివకుమార్ వ్యాఖ్యల తర్వాత మంత్రి నారా లోకేష్ చేసిన ట్వీట్ ఆసక్తికరంగా మారింది. 'మిగిలిన రాష్ట్రాలకు, ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న తేడా ఇదే.. మా ప్రజల నిజమైన సమస్యల్ని బ్లాక్‌మెయిల్‌గా కొట్టిపారేయ లేము. మేము వాటిని మర్యాదపూర్వకంగా శ్రద్ధ చూపించి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తాము' అన్నారు. అయితే ట్వీట్‌లో లోకేష్ 'బ్లాక్‌మెయిల్' పదాన్ని హైలెట్ చేశారు. దీంతో డీకే శివకుమార్‌కు కౌంటర్ ఇచ్చారా అనే చర్చ జరుగుతోంది.

బెంగళూరు కంపెనీ సీఈవో రాజేశ్ యాబాజీ తన ట్వీట్‌లో.. ' గతంలో ఇంటి నుంచి ఆఫీస్‌కు వెళ్లిరావడం సులభంగా ఉండేది.. ఇప్పుడు కఠినంగా ఉంది. మా కంపెనీ ఉద్యోగులు ఆఫీసుకు రావాలంటే గంటన్నర సమయం పడుతోంది. రోడ్లన్నీ గుంతలు, దుమ్ముతో ఉన్నాయి. గత ఐదేళ్లుగా ఎలాంటి మార్పు లేదు. మేము రీ లొకేట్ (ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని) అవ్వాలనుకుంటున్నాము' అన్నారు. ఈ ట్వీట్‌పై మంత్రి నారా లోకేష్ స్పందించారు. 'హాయ్ రాజేశ్.. నేను మీ కంపెనీని విశాఖపట్నానికి మార్చుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నాను. విశాఖపట్నం భారత్‌లోని అత్యుత్తమ ఐదు పరిశుభ్రమైన నగరాల్లో ఒకటిగా ఉంది. అక్కడ మౌలిక సదుపాయాలను మెరుగ్గా ఉన్నాయి.. విశాఖపట్నానికి మహిళలకు అత్యంత సురక్షిత నగరంగా గుర్తింపు ఉంది. నాకు డీఎం పంపండి' అని ట్వీట్ చేశారు. మొత్తానికి ఈ ట్వీట్ వ్యవహారం రెండు రాష్ట్రాల మధ్య పెద్ద చర్చకు దారి తీస్తోంది.



# వైసీపీతో 15 ఏళ్ల బంధాన్ని తెంచుకున్న నేత

ఆంధ్రప్రదేశ్: వైఎస్సార్‌సీపీకి 2024 ఎన్నికల్లో ఘోర పరాభవం తప్పలేదు.. ఆ పార్టీ కేవలం 11 సీట్లకు పరిమితమైంది. ఎన్నికల ఫలితాల తర్వాత ఆ పార్టీకి వరుసగా ఎదురు దెబ్బలు తగిలాయి.. పార్టీ నుంచి నేతలు ఒక్కొక్కరుగా బయటకు వెళుతున్నారు. రాజ్యసభ ఎంపీలు, ఎమ్మెల్సీలు పార్టీని వీడి కూటమి పార్టీల్లో చేరిపోయారు. అయితే మరో ఎమ్మెల్సీ కూడా తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీగా ఉన్న మర్రి రాజశేఖర్ ఇవాళ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో టీడీపీలో చేరనున్నారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో టీడీపీ తీర్థం పుచ్చుకోబోతున్నారు. మర్రి రాజశేఖర్ ఈ ఏడాది మార్చి 19న వైఎస్సార్‌సీపీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆయన సుదీర్ఘకాలం వైఎస్సార్‌సీపీలో పనిచేశారు.

మర్రి రాజశేఖర్ 2004లో చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి తొలిసారి ఎమ్మెల్యే అయ్యారు. 2009లో కాంగ్రెస్ పార్టీలో చేరి ఆ పార్టీ నుంచి పోటీ చేసి టీడీపీ అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు చేతిలో ఓడిపోయారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణం తరువాత 2010లో మర్రి రాజశేఖర్ వైఎస్సార్‌సీపీలో చేరారు. 2014లో చిలకలూరిపేట నుండి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేసి మళ్లీ ప్రత్తిపాటి పుల్లారావు చేతిలో ఓడిపోయారు. అనంతరం ఉమ్మడి గుంటూరు జిల్లా వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. 2018లో వైఎస్ జగన్ చేసిన పాదయాత్రలో ముఖ్య పాత్ర పోషించారు.

2019 ఎన్నికల ప్రచారం సమయంలో వైఎస్ జగన్ స్వయంగా మర్రి రాజశేఖర్‌కు ఎమ్మెల్సీ ఇస్తానని, మంత్రిని చేస్తానని ప్రకటించారు. అయితే ఆ హామీని నిలబెట్టుకోలేదు.. అనంతరం రాజశేఖర్‌కు 2023 మార్చిలో ఎమ్మెల్యే కోటాలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు.. కానీ మంత్రి పదవి మాత్రం రాలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 నెలల తర్వాత మర్రి రాజశేఖర్ వైఎస్సార్‌సీపీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. టీడీపీలో చేరతానని ప్రకటించారు.. అయితే ఆయన చేరికకు ఇన్ని రోజులు అడ్డంకులు ఎదురయ్యాయి.. ఇవాళ ఎట్టకేలకు పార్టీలో చేరుతున్నారు.

# రాజకీయాలకు వల్లభనేని వంశీ శాశ్వతంగా గుడ్ బై.!?



ఆంధ్రప్రదేశ్: 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఏపీ రాజకీయాలలో పలు ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి. టీడీపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి భారీ మెజారిటీతో అధికారంలోకి రాగా.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితమైంది. ఈ ఓటమి తాలూకా ప్రభావ ంతో చాలా మంది నేతలు పార్టీలు మారేశారు. కూటమిలోని ఏదో ఒక పార్టీలోకి చేరిపోయారు. మరికొందరు క్రియాశీలక రాజకీయాలకు దూరమయ్యారు. ఇంకొందరు వివిధ ఆరోప ణలు, కేసులతో జైలుకు కూడా వెళ్లిన పరిస్థితి. అలాంటి నేతలలో ఒకరు గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ మోహన్ . అయితే వల్లభనేని వంశీకి సంబంధించి సోషల్ మీడియాలో కొన్ని పోస్టులు, వార్తలు వైరల్ అవుతున్నాయి. తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన వల్లభనేని వంశీ.. అనతికాలంలోనే తన దూకుడుతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. 2014లో టీడీపీ నుంచి గన్నవరం అభ్యర్థిగా పోటీ చేసి తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత వైఎస్ జగన్ ప్రభంజనంలోనూ గన్నవరం నుంచి మరోసారి టీడీపీ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఇక 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. మరికొన్ని రోజులకు వల్లభనేని వంశీకి టీడీపీకి మధ్య విభేదాలు తలెత్తాయి. అనంతరం జరిగిన వివిధ రాజకీయ పరిణామాలలో వల్లభనేని వంశీ టీడీపీకి దూరం జరిగి.. వైసీపీకి చేరువయ్యారు. వైసీపీకి మద్దతుగా ఉంటూ వచ్చారు. ఈ క్రమంలోనే 2024 ఎన్నికలకు కొన్ని రోజుల ముందు పార్టీ ఫిరాయింపుల కింద వల్లభనేని వంశీ ఎమ్మెల్యే పదవిపైనా వేటు పడింది. అయితే 2024 ఎన్నికల్లో గన్నవరం నుంచి వైసీపీ తరుపున పోటీ చేసిన వంశీ.. యార్లగడ్డ వెంకట్రావు చేతిలో ఓడిపోయారు.

# ఆ వందేభారత్ రైలు అక్కడి వరకు..

ఆంధ్రప్రదేశ్: రైల్వే ప్రాజెక్టులు, అమృత్ భారత్ పథకం కింద రైల్వే స్టేషన్ల అభివృద్ధి, కొత్త రైళ్లు, ఇలా వరుసగా శుభవార్తలు అందుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తరపు నుంచి రిక్వెస్ట్‌లు వెళ్లడంతో సానుకూల స్పందన వస్తోంది. తాజాగా ఓ వందేభారత్ రైలుతో పాటుగా దసరా, దీపావళికి ప్రత్యేక రైళ్లపై తీపికబురు అందింది. విజయవాడ రైల్వే డీఆర్ఎం నరేంద్ర ఆనంద్ పాటిల్ పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం రైల్వే స్టేషన్‌ను పరిశీలి ంచారు. అక్కడ రూ.30 కోట్లతో అమృత్ భారత్ పథకం కింద చేపట్టిన పనుల్ని పరిశీలి ంచారు. ఈ సందర్భంగా కీలక ప్రకటన చేశారు. అమృత్ భారత్ పథకంలో భాగంగా రెండు విడతల్లో రూ.720 కోట్లతో 24 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు ఆనంద్ పాటిల్. నరసాపురం రైల్వే స్టేషన్‌లో కూడా రూ.30 కోట్లతో పనులు చేపట్టామన్నారు. నరసాపురానికి దసరా, దీపావళి పండుగ రద్దీని గమనించి రెండు ప్రత్యేక రైళ్లను నడుపుతామని ప్రకటించారు. అలాగే ప్రస్తుతం చెన్నై-విజయవాడ మధ్య నడుస్తున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు (20678)ను పొడిగించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ రైలును చెన్నై నుంచి విజయవాడ కాకుండా చెన్నై నుంచి వయా విజయవాడ నరసాపురం వరకు పొడిగిస్తామన్నారు. అయితే ఎప్పటి నుంచి ఈ రైలును పొడిగించేది త్వరలోనే క్లారిటీ వస్తుందన్నారు. వచ్చేవారంలో షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందంటున్నారు.

ఇటీవల కాలంలో విజయవాడ- విశాఖపట్నం మధ్య రైళ్లకు సంబంధించి రద్దీ పెరిగిందన్నారు ఆనంద్ పాటిల్. అందుకే ఈ మార్గంలో ప్రత్యామ్నాయంగా మరో రైల్వే లైన్ (మూడో లైను) నిర్మాణం చేపట్టాలని నిర్ణయించామని.. అందుకే ఈ కొత్త రైల్వే లైన్‌కు సంబంధించిన డీపీఆర్ కూడా రైల్వే బోర్డుకు పంపించాము అన్నారు. అంతేకాదు గోదావరి ప్రాంతంలో కీలకమైన కోటిపల్లి- నరసాపురం కొత్త రైల్వే లైను భూసేకరణపై ఫోకస్ పెట్టామని.. ఈ ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తామన్నారు. 2027లో జరగబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని.. కొవ్వూరు, నరసాపురం, రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్లు అభివృద్ధి చేస్తున్నామన్నారు. విజయవాడ-చెన్నై మధ్య నడుస్తున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు (20678) పొడిగింపుపై నరసాపురం ప్రాంత వాసులు ఆశలు పెట్టుకున్నారు. కేంద్రమంత్రి శ్రీనివాసవర్మతో పాటూ ఆ ప్రాంత ప్రజా ప్రతినిధు లు పలు సందర్భాల్లో ఈ రైలును నరసాపురం వరకు పొడిగించమని కోరారు. తప్ప షెడ్యూల్ మాత్రం విడుదల చేయలే దు. వందేభారత్ పొడిగింపు ఎప్పటి నుంచో క్లారిటీ ఇస్తూ వెంటనే రైల్వే అధికారులు షెడ్యూల్ విడుదల చేయాలాని కోరుతున్నారు. అయితే తాజాగా విజయవాడ డీఆర్ఎం ఈ అంశంపై స్పందించ డంతో వందేభారత్ రైలు పొడిగింపుపై కసరత్తు జరుగుతోందనే టాక్ వినిపిస్తోంది.

# దసరా సెలవులు మారాయి



ఆంధ్రప్రదేశ్: స్కూల్ విద్యార్థులకు మంత్రి నారా లోకేష్ తీపికబురు చెప్పారు. దసరా సెలవుల్ని మరో రెండు రోజులు పెంచారు.. ఈ మేరకు మంత్రి నారా లోకేష్ ట్వీట్ చేశారు. 'పాఠశాలలకు దసరా సెలవులు ఈ నెల 22 నుండి ఇవ్వాలని ఉపాధ్యాయులు కోరుతున్నారని టీడీపీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలు నా దృష్టికి తీసుకొచ్చారు. వారి కోరిక మేరకు విద్యా శాఖ అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకున్నాం. ఈ నెల 22 నుండి అక్టోబర్ 2 వరకూ దసరా పండుగ సెలవులు ఇవ్వాలని నిర్ణయించాము' అంటూ మంత్రి లోకేష్ ట్వీట్ చేశారు. వాస్తవానికి ఏపీ ప్రభుత్వ దసరా సెలవుల్ని ఈ నెల 24 నుంచి అక్టోబర్ 2 వరకు (9 రోజులు) మాత్రమే ఇచ్చింది. అయితే పలువురు ఎమ్మెల్సీలు మంత్రి నారా లోకేష్‌కు లేఖ రాశారు. స్కూల్ విద్యార్థులకు ఈ నెల 22 నుంచి సెలవులు ఇవ్వాలని కోరారు. వెంటనే స్పందించిన మంత్రి నారా లోకేష్ ఈ నెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు (11 రోజులు) దసరా సెలవులు ఇస్తున్నట్లు తెలిపారు. అయితే ఈ నెల 21 ఆదివారం కావడంతో.. ఆ రోజు నుంచే పిల్లల స్కూళ్లకు సెలవులు ప్రారంభమవుతాయి. ఈ నెల 21 నుంచి అక్టోబర్ 2 వరకు 12 రోజుల పాటూ సెలవులు వచ్చినట్లు లెక్క. తెలంగాణలో సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 3 వరకు దసరా సెలవుల్ని ప్రకటించారు. అక్కడ మొత్తం 13 రోజుల పాటూ దసరా సెలవులు ఇచ్చారు. అంటే అక్టోబర్ 4 నుంచి స్కూల్స్ ప్రారంభమవుతాయి. అలాగే అక్టోబర్ 2న దసరా పండుగ వచ్చింది.. అయితే అదే రోజు గాంధీ జయంతి కూడా ఉంది. ఈసారి గాంధీ జయంతి సెలవు దినం దసరాతో కలిసి రావడంతో పిల్లలు ఒక సెలవును మిస్ అయ్యారని చెప్పాలి. మొత్తం మీద ఈసారి తెలుగు రాష్ట్రాల్లో విద్యార్థులకు దసరా సెలవులు చాలానే ఇచ్చారు.. ఇంకేముంది ఫుల్ ఎంజాయ్.

# బస్తా ఏకంగా రూ.1500, ఇదో కొత్త బిజినెస్

ఆంధ్రప్రదేశ్: రేషన్ బియ్యం అక్రమంగా తరలిపోతోంది. పల్నాడు ప్రాంతంలో రేషన్ బియ్యాన్ని పాలిష్ చేసి, సన్న బియ్యంగా మార్చి చెన్నైకి తరలిస్తున్నారు. ప్రకాశం జిల్లాలో లారీ బోల్తా పడటంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దళారులు రేషన్ కార్డుదారుల నుంచి తక్కువ ధరకు బియ్యం కొని, మిల్లులకు అమ్మేస్తున్నారు. అక్కడ వాటిని రీసైక్లింగ్ చేసి, కొత్త సంచుల్లో నింపి ఎక్కువ ధరకు అమ్ముతు న్నారు. రేషన్ బియ్యాన్ని పాలిష్ చేసి సన్న బియ్యం పేరుతో అమ్మేస్తున్నారు. దర్జాగా ఈ బియ్యాన్ని రాష్ట్రం నుంచి తరలిస్తున్నారు.. ఇటీవల ప్రకాశం జిల్లాలో జరిగిన ఓ రోడ్డు ప్రమాదంతో ఈ గుట్టు బయటపడింది. ఈ వ్యవహారంపై ఆరా తీస్తే అసలు డొంక కదిలింది. పల్నాడు ప్రాంతంలో రేషన్ బియ్యాన్ని అక్రమార్కులు సన్న బియ్యంగా మార్చి ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ బియ్యాన్ని చెన్నైకి తరలిస్తున్నారు.

ఈ నెల 17న ప్రకాశం జిల్లా మద్దిపాడు దగ్గర లారీ బోల్తా పడింది.. ఈ క్రమంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా బయటపడింది. ఈ బియ్యం గురించి ఆరా తీస్తే అసలు కథ బయటకొచ్చింది. కొందరు అక్రమార్కులు రేషన్ బియ్యాన్ని ఒకటికి రెండుసార్లు పాలిష్ చేస్తున్నారు.. రీసైక్లింగ్ చేసి వాటిని సన్న బియ్యంగా మారుస్తున్నారు. ఈ బియ్యాన్ని 25 బస్తాల్లో నింపేస్తున్నారు. ఆ బియ్యాన్ని ఎక్కువ ధరకు అమ్మేసి క్యాష్ చేసుకుంటు న్నారు. ఆ తర్వాత వాటిని వేరే ప్రాంతాలకు తరలించి సన్న బియ్యం పేరుతో ఈ దందా సాగిస్తున్నారు. ఈ బియ్యం ఎక్కడి నుంచి వచ్చాయని ఆరా తీస్తే పల్నాడు ప్రాంతం నుంచి వచ్చినట్లు తేలింది. రేషన్ కార్డు ఉన్నవారికి బియ్యం ఇవ్వకుండా దళారులు కొంటున్నట్లు చెబుతున్నారు. కిలో బియ్యం రూ.12కు కొనుగోలు చేసి వాటిని మిల్లులకు రూ.20కు అమ్మేస్తున్నారట. ఆ తర్వాత రేషన్ మాఫియా వాటిని సన్న బియ్యంగా రీసైక్లింగ్ చేసి మార్చేస్తున్నారు. కొత్త సంచుల్లో ప్యాక్ చేసి 25 కిలోల బస్తా రూ.1500కు అమ్మేస్తున్నారు. ఇలా అక్రమార్కులు డబ్బులు సంపాదిస్తున్నారట. ఈ క్రమంలో రేషన్ బియ్యాన్ని సన్న బియ్యంగా మార్చేసి చెన్నైకు తరలిస్తున్నారట. గతంలో పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్వయంగా రంగంలోకి దిగారు. ఆకస్మికంగా దాడులు చేసి రేషన్ బియ్యం మాఫియా గుట్టురట్టు చేశారు. కొన్ని రైస్ మిల్లుల్లో రేషన్ బియ్యాన్ని సీజ్ చేశారు. మళ్లీ కొద్దిరోజులకే ఈ రేషన్ బియ్యం దందా మొదలైందంటున్నారు. అధికారులు నిఘా ఉంచినా కొందరు అందరి కళ్లుగప్పి బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి సరిహద్దులు దాటిస్తున్నారు. గతంలో కాకినాడకు రేషన్ బియ్యాన్ని తరలించేవారు.. ఇప్పుడు రూటు మార్చి చెన్నైకు తరలిస్తున్నట్లు చెబుతున్నారు. చెన్నై నుంచి ఈ బియ్యాన్ని విదేశాలకు కూడా రవాణా చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ఈ రేషన్ బియ్యం అక్రమ రవాణాపై నిఘా పెంచి.. అక్రమార్కులకు చెక్ పెడితే కానీ ఈ దందా ఆగేలా లేదు.

# రూ.800 కోట్లతో, గ్రీన్ సిగ్నల్..



విశాఖపట్నం: రైళ్ల సంఖ్య పెరగడంతో విశాఖపట్నం రైల్వే స్టేషన్‌పై ఒత్తిడి పెరుగుతోంది. కొన్ని రైళ్లను సింహాచలం, గోపాలపట్నం, పెందుర్తి స్టేషన్‌లలో నిలిపివేయాల్సిన పరిస్థితి వస్తోంది. గూడ్స్ రైళ్లకు సమస్యలు తప్పడం లేదు. ప్రస్తుతం ఉన్న లైన్లు సరిపోక ఈ సమస్యలు ఎదురవుతున్నాయని చెబుతున్నారు. కొన్ని మార్గాల్లో కేవలం రెండు లైన్లు మాత్రమే ఉండటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ అంశాలన్ని గమనించి విశాఖపట్నం జిల్లాలో కొత్త రైల్వే లైన్‌ల నిర్మాణం దిశగా అడుగులు పడుతున్నాయి. కొత్త లైన్లకు రైల్వేశాఖ నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చింది అయ్యింది.

రైల్వేమంత్రిత్వశాఖ కొత్త లైన్ల నిర్మాణానికి ఆమోదించింది.. ఈ మేరకు భూసేకరణపై ఫోకస్ పెట్టారు. విశాఖ-గోపాలపట్నం రైల్వే స్టేషన్‌ల మధ్య 15.31 కి.మీ పొడవున కొత్త లైన్లు (మూడు, నాలుగో లైన్లు) నిర్మించనున్నారు.. వ్యయం రూ.159.47 కోట్లుగా అంచనా వేస్తున్నారు. ఈ కొత్త లైన్లు అందుబాటులోకి వస్తే రద్దీ తగ్గుతుందంటున్నారు. పెందుర్తి-ఉత్తర సింహాచలం దగ్గర 7.13 కి.మీ.ల మేర జిల్లాలోనే తొలిసారిగా ఇక్కడ పై వంతెన నిర్మించనున్నారు. గూడ్సు రైళ్లు దువ్వాడ వైపు ఆపకుండా పంపొచ్చు అంటున్నారు. దీనికి వ్యయం రూ. 183.65 కోట్లుగా నిర్ణయించారు. దువ్వాడ-ఉత్తర సింహాచలం రూట్‌లో 20.5 కిలోమీటర్లలో కొత్త రైల్వే లైన్లు (మూడు, నాలుగో లైన్లు) నిర్మించనున్నారు. ఈ లైన్లు పూర్తైతే విజయవాడ వైపు వెళ్లే రైళ్లను త్వరగా పంపొచ్చు అంటున్నారు.. అదనపు రైళ్లను అందుబాటులోకి తీసుకురావొచ్చంటున్నారు. ఈ లైన్ అంచనా వ్యయం రూ.302.25 కోట్లుగా తేల్చారు. వడ్లపూడి- గేట్ కేబిన్ జంక్షన్ రూట్‌లో 12.5 కి.మీ. మేర గంగవరం పోర్టు,

**పెందుర్తి-ఉత్తర సింహాచలం దగ్గర 7.13 కి.మీ.ల మేర జిల్లాలోనే తొలిసారిగా ఇక్కడ పై వంతెన నిర్మించనున్నారు. గూడ్సు రైళ్లు దువ్వాడ వైపు ఆపకుండా పంపొచ్చు అంటున్నారు. దీనికి వ్యయం రూ. 183.65 కోట్లుగా నిర్ణయించారు.**

విశాఖ స్టీల్‌ప్లాంట్ మీదుగా కొత్తగా మూడు, నాలుగో లైన్లు ప్లాన్ చేశారు. ఈ లైన్ల అంచనా వ్యయం రూ.154.28 కోట్లుగా నిర్ణయించారు. ఈ కొత్త రైల్వే లైన్‌లతో ప్రయాణికులు, గూడ్స్ రైళ్ల ఆలస్యం తగ్గుతుందంటున్నారు. రన్నింగ్ టైమ్ కుదించి, వేగం పెరుగుతుందంటున్నారు. రైల్వేశాఖ రాష్ట్రంలో 11 మార్గాల్లో కొత్త రైల్వే లైన్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే.

# చుక్కేసి.. పాముతోనే పక్కేసి.. తెల్లారేసరికి..

తిరుపతి: సాధారణంగా విషపురుగులను చూస్తే ఎవరైనా భయపడకమానరు. అవి కనిపించినప్పుడు, కొంతమంది వాటికి దూరం జరిగితే, మరికొందరు కాలికి పని చెప్తుంటారు. ఇక పాము అలాంటివి కనిపిస్తే ఉసేన్ బోల్ట్‌కు కజిన్ బ్రదర్ లెక్కన పరుగు పెట్టడం ఖాయం. కానీ వీడెవడండీ బాబూ.. పామును పట్టుకుని మరీ ఇలా చేశాడు.. తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలం చియ్యవరం.. ఈ ఊర్లోని వెంకటేష్ అనే వ్యక్తికి మద్యం తాగే అలవాటు ఉంది. అసలే కోతి, దానికి తోడు కల్లు తాగింది.. ఆపైన తేలు కుట్టింది అన్నట్లుగా చుక్క పడితే మనోడికి లెక్క ఉండదు. ఇదిలా ఉండగానే గురువారం రాత్రి వెంకటేష్ ఫుల్లుగా మద్యం తాగాడు. తాగిన తర్వాత ఊగుతూ తూలుతూ ఇంటికి బయల్దేరాడు. ఇలా వెళ్తున్న సమయంలో మనోడికి ఓ నల్లటి వస్తువు కనిపించింది. నిషా మత్తులో ఉన్న వెంకటేష్ పామును తాడనుకున్నాడో ఏమో తెలియదు కానీ.. నల్లటి త్రాచు పామును సరిగా గమనించలేదు. దాని డ్యూటీ అది చేసేసింది.. వెంకటేష్‌ను తాచుపాము కాటేసింది. అయితే ఎంత తాగాడో, ఏం తాగాడో తెలియదు కానీ.. పాము కాటేసిందన్న కోపంతో వెంకటేష్ పామును పట్టుకుని దాని తలను కొరికేశాడు. అక్కడితో ఊరుకున్నాడా అంటే అదీ లేదు. చచ్చిపోయిన పామును తనతో పాటుగా ఇంటికి పట్టుకెళ్లాడు. తన పక్కనే పామును పెట్టుకుని పడుకున్నాడు. మత్తులో నిద్రలోకి జారుకున్నాడు. అయితే పామును కొరకటంతో



దాంట్లోని విషం వెంకటేష్ ఒంట్లోకి ప్రవేశించింది. దీంతో అర్ధరాత్రి వేళ అయ్యేసరికి వెంకటేష్ అస్వస్థతకు గురయ్యాడు. వెంకటేష్ ఆరోగ్య పరిస్థితిలో మార్పులు వచ్చాయి. దీంతో కుటుంబసభ్యులు గమనించి వెంటనే శ్రీకాళహస్తి ఆస్పత్రికి తరలించారు. అనంతరం అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం శుక్రవారం ఉదయం తిరుపతిలోని రుయా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం తిరుపతిలోని రుయా ఆస్పత్రిలో వెంకటేష్‌కు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. అయితే ఈ ఘటన గురించి తెలిసిన జనం.. ఎంత తాగితే మాత్రం పామును కొరికేయటం ఏమిటీ అంటూ చెవులు కొరుక్కుంటున్నారు.

# ఆ ట్యాక్స్ భారీగా తగ్గింపు.!



ఆంధ్రప్రదేశ్: వాహనదారులకు ప్రభుత్వం తీపికబురు వినిపించింది. పాత వాహనాలకు చెల్లించే గ్రీన్ ట్యాక్స్ తగ్గింపు బిల్లుకు ఏపీ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అసెంబ్లీలో ఈ బిల్లు ప్రవేశపెట్టగా సభ ఆమోదం తెలిపింది. మరోవైపు ఇప్పటికే ఆర్డినెన్స్ ద్వారా రాష్ట్రంలోని వాహనదారులకు గ్రీన్ ట్యాక్స్ తగ్గింపు ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. రూ.20 వేల వరకూ ఉన్న గ్రీన్ ట్యాక్స్‌ను రూ.3000 వేల వరకూ తగ్గించారు.

మోటారు వాహనాల ట్యాక్సేషన్ చట్టంలో సవరణలు చేస్తూ ఏపీ రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ బిల్లును ఏపీ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. అనంతరం ఏపీ అసెంబ్లీ ఈ బిల్లును ఆమోదించింది. ఈ బిల్లు చట్ట రూపం దాల్చితే ఏపీలో పాత వాహనాలపై గ్రీన్ ట్యాక్స్ రూ.20 వేల నుంచి రూ.3000లకు తగ్గనుంది. మరోవైపు తాము అధికారంలోకి వస్తే గ్రీన్ ట్యాక్స్ తగ్గిస్తామని ఎన్నికల సమయంలో టీడీపీ కూటమి హామీ ఇచ్చింది. ఇక ఇచ్చిన మాట ప్రకారం.. గ్రీన్ ట్యాక్స్ తగ్గిస్తూ ఆర్డినెన్స్ కూడా జారీ చేశారు. తాజాగా చట్టంలో సవరణలు చేస్తూ బిల్లు అసెంబ్లీ ముందు పెట్టగా..శాసనసభ ఆమోదం లభించింది. సాధారణంగా లారీలు, బస్సులు లాంటి వాహనాలకు ఏడేళ్ల తర్వాత ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాలంటే గ్రీన్ ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. అయితే వాహనం రకం, వయసును అనుసరించి గ్రీన్ ట్యాక్స్ కనిష్టంగా రూ.800 నుంచి గరిష్టంగా రూ.15000 నుంచి రూ.20 వేల వరకుఉంటుంది. ఈ గ్రీన్ ట్యాక్స్ ద్వారా ప్రభుత్వానికి కూడా ఆదాయం సమకూరుతూ ఉంటుంది. 2018-2019, 2019-2020 ఆర్థిక సంవత్సరాల్లో గ్రీన్ ట్యాక్స్ (హరిత పన్ను) ద్వారా ఏపీ రవాణా శాఖకు ఏటా రూ.5 కోట్ల వరకు ఆదాయం సమకూరింది. 2022-23లో రూ.89.96 కోట్లు, 2023-2024లో రూ.102.94 కోట్ల వరకూ ఆదాయం వచ్చింది.

# ఇక నుంచి వారికి ఫీజు రీయింబర్స్‌మెంట్ రాదు..?

తెలంగాణ: రాష్ట్రంలో ఇంజినీరింగ్ కళాశాలల సంఖ్య పెరుగుతున్న కొద్దీ బీటెక్ సీట్లలో కూడా గణనీయమైన పెరుగుదల కనిపిస్తోంది. కొన్ని కళాశాలల్లో 300 నుంచి 500 వరకు సీట్లు ఉండగా.. మరికొన్ని ప్రతిష్టాత్మక కాలేజీల్లో 1000 నుంచి1800 పైగా సీట్లు ఉన్నాయి. వీటిలో సుమారు 70 శాతం కన్వీనర్ కోటాకు కేటాయించబడతాయి. మిగిలిన సీట్లను మేనేజ్ మెంట్ కోటాలో భర్తీ చేస్తారు. అయితే కన్వీనర్ కోటా కింద అర్హులైన విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ కల్పిస్తున్నందువల్ల ప్రతి సంవత్సరం ఖజానాపై భారీ భారం పడుతోంది. కన్వీనర్ కోటాలో ఆదాయ సర్టిఫికేట్ బేస్ చేసుకొని ఈ ఫీజు రీయింబర్స్ మెంట్ ఇస్తున్నారు.

అయితే తాజాగా దీనిపై.. విద్యాసంస్థల ప్రతినిధులు.. బీటెక్ సీట్ల సంఖ్యను పరిమితం చేసి.. ఒక్కో బ్రాంచ్‌లో రెండు సెక్షన్ల (120 సీట్లు) వరకు మాత్రమే ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తింపజేయాలని ప్రభుత్వానికి సూచించారు. దీనిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, విద్యా మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో జరిగిన చర్చల్లో కూడా ఇదే అంశం



ప్రధానంగా ప్రస్తావనకు వచ్చింది. త్వరలోనే అధికారులు, కళాశాలల ప్రతినిధులతో కూడిన ప్రత్యేక కమిటీని నియమించి, రీయింబర్స్‌మెంట్ విధానం హేతుబద్ధతపై సమీక్ష జరపాలని నిర్ణయించారు. 100 ఎకరాల పొలం ఉన్నవారు కూడా తమకు పీజు రీయింబర్స్ మెంట్ రాలేదు అని ఫిర్యాదు చేస్తున్నట్లు ఓ మంత్రి వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. చర్చల్లో పాల్గొన్న అధికారులు, ఇతర రాష్ట్రాల్లో పేద కుటుంబాలకే రీయింబర్స్‌మెంట్ ఇస్తారని.. కానీ తెలంగాణలో కన్వీనర్ కోటాలో చేరిన వారిలో 85 శాతం మందికి లబ్ధి అందుతోందని ప్రస్తావించారు. ఈ విధానంలో మార్పులు చేసి, నిజమైన అర్హులకు మాత్రమే ప్రయోజనం అందేలా చూడాలని నిర్ణయం తీసుకుంటున్నట్లు సమాచారం. సీట్ల పరిమితి విధిస్తే ప్రతి సంవత్సరం రీయింబర్స్‌మెంట్ వ్యయం సగం వరకు తగ్గుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

మరోవైపు.. ఈ ఏడాది జేఎన్టీయూ (%జీచీఖ%) వంటి ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో కూడా అనూహ్యంగా సీట్లు మిగిలిపోయాయి. సాధారణంగా జేఎన్టీయూలో సీట్లు నిండిపోవడం సహజం. అయితే ఈసారి కొన్ని కొత్త కోర్సులపై ఆసక్తి తగ్గిపోవడం, ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలు అధిక సంఖ్యలో సీట్లు కల్పించడం వల్ల సీట్లు ఖాళీగా మిగిలాయని తెలుస్తోంది. దీంతో ఇంజినీరింగ్ విద్యార్థుల భవిష్యత్తు ప్రణాళికలపై కూడా ప్రభావం చూపుతోంది.

## హైదరాబాద్‌కు బుల్లెట్ రైలు..

తెలంగాణ: ముఖ్యమంత్రి ఢిల్లీలో జరిగిన ఒక సదస్సులో పాల్గొని, హైదరాబాద్ నగరం భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. ' తెలంగాణ రైజింగ్ 2047 ' అనే లక్ష్యంతో, రాబోయే 20 ఏళ్ళలో తెలంగాణను ఒక అభివృద్ధి చెందిన.. సుస్థిర రాష్ట్రంగా మార్చడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన వెల్లడించారు. ఈ ప్రయాణంలో ప్రైవేట్ భాగస్వామ్యం ఎంతగానో అవసరమని కూడా ఆయన నొక్కి చెప్పారు.

**రవాణా, పట్టణ మౌలిక వసతులు..**

ప్రస్తుతం 70 కిలోమీటర్లు ఉన్న మెట్రో రైలు మార్గాన్ని 150 కిలోమీటర్లకు విస్తరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం రోజుకు 5 లక్షల మంది ప్రయాణిస్తున్న మెట్రో రైలులో.. రాబోయే ఐదేళ్లలో ఈ సంఖ్యను 15 లక్షలకు పెంచడమే తమ ధ్యేయమని సీఎం చెప్పారు. అంతేకాకుండా, రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంతో నగరం చుట్టూ ఉన్న ప్రాంతాలు మరింత మెరుగ్గా అనుసంధానం అవుతాయని, హైదరాబాద్-బెంగుళూరు మధ్య బుల్లెట్ రైలు ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వాన్ని కోరామని తెలిపారు. ఇది ప్రయాణ సమయాన్ని బాగా తగ్గిస్తుంది. హైదరాబాద్‌కు ఒకప్పుడు జీవనదిగా ఉన్న మూసీ నదిని తిరిగి పునరుద్ధరించడానికి ప్రభుత్వం నిబద్ధతతో ఉంది.

గుజరాత్‌లోని సబర్మతి తీరంలా మూసీని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా, కాలుష్య కారక పరిశ్రమలను నగరం వెలుపలికి తరలించి, పర్యావరణహితమైన ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నారు. అభివృద్ధి చేయడానికి 'ఫ్యూచర్ సిటీ'ని నిర్మిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇది విమానా శ్రయం నుంచి సులభంగా చేరుకునేలా ఉంటుంది.

వ్యవసాయ రంగంలో గ్రామీణ ప్రాంతాల్లో పంటల దిగుబడిని పెంచడానికి ప్రత్యేక కార్యక్రమాలు చేపడు తున్నామని చెప్పారు. మాదకద్రవ్యాల నివారణలో తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శంగా నిలిచారని ఆయన ప్రశంసించారు. ఆర్థిక వ్యవస్థను 2034 నాటికి ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్లకు పెంచాలనేది తమ ప్రధాన లక్ష్యమని సీఎం వివరించారు.

# సిరిసిల్ల కలెక్టర్‌పై ప్రభుత్వం సీరియస్..

## నోటీసులు జారీ.. 3 రోజుల్లోగా వివరణ ఇవ్వాలంటూ

సిరిసిల్ల: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూకు తాజాగా భారీ షాక్ తగిలింది. ఆయనకు నోటీసులు జారీ చేశారు. ప్రొటోకాల్ ఉల్లంఘించారనే ఆరోపణలో నేపథ్యంలో కలెక్టర్‌కు నోటీసులు జారీ చేయడం తాజాగా సంచలనంగా మారింది. అసలేం జరిగిందంటే.. రెండు రోజుల క్రితం అనగా సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ప్రొటోకాల్ ఉల్లంఘించారనే ఆరోపణలు వచ్చాయి. ఈక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి.. కె.రామకృష్ణారావు సందీప్ కుమార్ ఝూకు సంజాయిషీ నోటీసులు జారీ చేశారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా అధికారికంగా నిర్వహించిన ప్రొటోకాల్ కార్యక్రమంలో సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ నిబంధనలు పాటించలేదని ఆరోపిస్తూ.. ఆయన తీరును పలువురు తప్పుపట్టారు. దీనిపై సెప్టెంబర్ 22, సోమవారం మధ్యాహ్నం 3 గంటల లోపు సంజాయిషీ ఇవ్వాలని సీఎస్.. కలెక్టర్ సందీప్ కుమార్ ఝూకి ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ ఇచ్చే వివరణను పరిశీలించిన తర్వాత ఆయనపై తదుపరి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ప్రొటోకాల్ నిబంధనలు ఉల్లంఘించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆగ్రహంగా ఉంది. అందుకే ఆయనపై చర్యలకు సిద్ధమైంది. అసలేం జరిగిందంటే.. సెప్టెంబర్ 17న ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఉదయం 9.55 గంటలకే జిల్లా కేంద్రంలోని జిల్లా పరేడ్ గ్రౌండ్‌కు వచ్చి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉంది.

ఆ తర్వాత కలెక్టర్ ముఖ్య అతిథిని ఆహ్వానించాలి. ఇక ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా విప్ ఆది శ్రీనివాస్ కలెక్టర్ కన్నా ముందే పరేడ్ గ్రౌండ్‌కు వచ్చారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ కోసం ఎదురు చూశారు. అయితే 10 గంటలు దాటినా కలెక్టర్ రాలేదు. దీంతో శ్రీనివాస్ కలెక్టర్ లేకుండానే జెండా ఆవిష్కరణ చేశారు. పైగా ఈ కార్యక్రమం కోసం కలెక్టర్ సందీప్ ఝూ..



అధికారులు, ఇతర సిబ్బందిని సమీకరించలేదు. అలానే ముఖ్య అతిథికి సందేశం అవసరం లేదని కలెక్టర్ చెప్పడంతో.. ఏదో తూతూమంత్రంగా కార్యక్రమాన్ని ముగించారు. అయితే కలెక్టర్ తీరుపై సర్వత్రా విమర్శలు వచ్చాయి. పైగా ప్రభుత్వం కూడా ఆ అంశాన్ని చాలా సీరియస్‌గా తీసుకుంది. అందుకే ఆయనకు నోటీసులు జారీ చేసి.. చర్యలకు ఆదేశించింది. ఈ సందర్భంగా ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. కలెక్టర్లు, ఇతర అధికారులు.. ప్రజా ప్రతినిధులకు గౌరవం ఇవ్వకపోయినా.. ప్రొటోకాల్ పాటించకపోయినా తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి వస్తుందని తాజాగా హెచ్చరించింది. మరి ఈ నోటీసులపై సందీప్ కుమార్ ఝూ ఎలా స్పందిస్తారో చూడాలి.

## 12,452 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్

తెలంగాణ: నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే భారీ శుభవార్త చెప్పేందుకు రెడీ అవుతోంది. ఇప్పటికే అంగన్‌వాడిల్లో 15 వేలకు పైగా పోస్టుల భర్తీ చేయడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోన్న సంగతి తెలిసిందే. అలానే మిగతా శాఖల్లో ఉన్న ఖాళీలకు సంబంధించిన వివరాలు సేకరిస్తుంది. దీని కోసం ఒక సబ్ కమిటీని కూడా నియమించింది. అలానే గురుకులాల్లో వివిధ విభాగాల్లో ఉన్న 3 వేలకు పైగా పోస్టులను భర్తీ చేస్తామని తెలిపింది. ఇదిలా ఉంటే ఆర్టీసీ కూడా ఉద్యోగాల భర్తీకి రెడీ అవుతోంది. త్వరలోనే ఆర్టీసీలో 1743 ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు ప్రకటించారు. ఈక్రమంలోనే రేవంత్ సర్కార్ నిరుద్యోగులకు మరో శుభవార్త చెప్పడానికి రెడీ అవుతోంది. సుమారు 12 వేల పైచిలుకు ఉద్యోగాలు భర్తీ చేయబోతుందని సమాచారం.

తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగ ఖాళీలపై దృష్టి సారించింది. శాఖల వారీగా ఖాళీల వివరాలను సేకరిస్తోంది. దీనిలో భాగంగా తాజాగా రాష్ట్ర పోలీసు శాఖ.. డిపార్ట్‌మెంట్‌లో ఉన్న ఖాళీల వివరాలను ప్రభుత్వానికి అందించింది. పోలీస్ డిపార్ట్‌మెంట్ పరిధిలో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ (నేరుగా నియామకాలు) ద్వారా మంజూరైన పోస్టులు, ఇప్పుడు విధులు నిర్వహిస్తున్న వారి సంఖ్య, ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను తెలియజేసింది. దీని ప్రకారం.. ప్రస్తుతం రాష్ట్ర పోలీసు డిపార్ట్‌మెంట్ పరిధిలో.. వివిధ కేటగిరీల్లో 12,452 ఉద్యోగ ఖాళీలున్నాయి. వీటిల్లో అత్యధికంగా సివిల్ పోలీస్ కానిస్టేబుల్ వ విభాగంలో 8,442 పోస్టులు ఉండగా, పోలీస్ కానిస్టేబుల్ (ఏఆర్) కేటగిరీలో 3,271 వేకెన్సీలు ఉన్నాయి. అలానే ఇన్‌స్పెక్టర్ పోస్టుల విషయానికి వస్తే.. ఎస్సై సివిల్ కేటగిరీలో 677, ఏఆర్ కేటగిరీలో 40 ఖాళీలు, టీజీఎస్‌పీ కేటగిరీలో 22 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పోలీసు డిపార్ట్‌మెంట్ ఆర్థిక శాఖకు సమర్పించిన నివేదికలో వెల్లడించింది. రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఉన్న ఖాళీలు, ఉద్యోగుల సంఖ్య, మంజూరైన పోస్టులు.. ఇలా వివిధ కోణాల్లో సమీక్ష చేయడం కోసం ప్రభుత్వం మాజీ సీఎస్ శాంతికుమారి ఆధ్వర్యంలో సీనియర్ ఐఏఎస్ అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఇది శాఖల వారీగా సమీక్షలు నిర్వహిస్తోంది. ఉద్యోగులు, ఖాళీల సంఖ్య గురించి ప్రభుత్వ శాఖలు కచ్చితమైన సమాచారాన్ని కమిటీకి అందించాలని అన్ని విభాగాధిపతులకు ప్రత్యేకంగా సర్క్యులర్ జారీ చేశారు. ఈ సమీక్షలు పూర్తయిన తర్వాత ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తారు. దీని ఆధారంగా ఖాళీలతో జాబ్ క్యాలెండర్ తయారు చేస్తారు. ఆ తర్వాత దాని ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేయనున్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడిలో..

ఒక్క క్షణం ముందు సాదాసీదా ఆటగా అనిపించిన పేకాట, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఒక కుటుంబానికి తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ శివారులో జరిగిన పోలీసుల దాడి.. స్థానికంగా చాకలి రాజయ్య అనే 55 ఏళ్ల వ్యక్తి ప్రాణాలు తీసింది. ఆ రోజు సాయంత్రం.. పేకాట స్థావరంపై అకస్మాత్తుగా పోలీసులు దాడి చేయగా భయంతో అక్కడున్నవారు తమను తాము కాపాడుకునే ఉద్దేశంతో పరుగులు తీశారు. వారిలో గుండె వ్యాధితో బాధపడుతున్న రాజయ్య కూడా ఉన్నాడు.

మానేరు వాగు ఒడ్డునకు చేరుకునేలోపే అతని శ్వాస ఆడక కుప్పకూలి పోయాడు. అక్కడే చలించిపోయిన శరీరం.. కళ్ల ముందే ప్రాణం విడిచిపెట్టిన దృశ్యం చూసిన వారంతా షాక్‌కి గురయ్యారు. సాధారణంగా కూలీ పనులు చేసుకుంటూ బతికే రాజయ్య, కుటుంబానికి అండగా ఉండేవాడు. ఇంటి ముందు కూర్చుని గుండెలవిసేలా విలపిస్తున్న భార్య వేదన, మౌనంగా కన్నీటి ధారలు కారుస్తున్న బంధులవుల బాధ ప్రతి ఒక్కరి హృదయాన్ని తాకింది. పోలీసుల దాడి కారణంగా ఆటను ఆపి పారిపోవడం సహజమే కానీ.. ఆ ఒక్క క్షణం నిర్ణయం రాజయ్య ప్రాణాలు బలిగొంది. బతికే ప్రయత్నంలో మరణం దారిలో ఎదురొచ్చింది. గ్రామం మొత్తం శోకసం ద్రంలో మునిగిపోయింది.

# భార్యను హైదరాబాద్‌లో వదిలేసి వెళ్లిన అమెరికా పోలీసు..

## విదేశాంగ శాఖ సాయం కోరిన మహిళ..

అమెరికా సంబంధం.. అందునా.. అక్కడ పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో వర్క్ చేస్తున్న వ్యక్తితో పెళ్లి కావడంతో ఆమె సంతోషానికి అవధులు లేకుండా పోయింది. పెళ్లైన రెండేళ్ల తర్వాత భర్త దగ్గరకు వెళ్లిన మహిళకు ఏడాదిలోపే తన ఆశలు ఆడియాసలు అయ్యాయని అర్థం అయ్యింది. సర్లే సర్దుకుపోదామనుకున్నా.. అతడు అందుకు సిద్ధంగా లేడు. ఎలాగైనా భార్యను వదలించుకోవాలని భావించి.. ఇండియా తీసుకు వచ్చాడు. భార్యను పుట్టింటికి వెళ్లమని చెప్పిన అతడు.. ఆమె పాస్‌పోర్ట్, గ్రీన్ కార్డ్, విలువైన పత్రాలు తీసుకుని అమెరికా వెళ్లిపోయాడు. దీంతో సదరు మహిళ విదేశాంగ శాఖ సాయం కోరుతోంది.

ఎన్నారై భర్త తనను మోసం చేశాడంటూ హైదరాబాద్ మహిళ పోలీసులను ఆశ్రయించింది. తన భర్త తనను ఇండియాలోనే వదిలేసి వెళ్లాడని.. పైగా తన పాస్పోర్ట్, గ్రీన్ కార్డు, విలువైన వస్తువులతో పారిపోయాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనను మోసి చేసి వెళ్లిన భర్త మీద తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటుగా కేంద్ర విదేశాంగ మంత్రికి కూడా లేఖ రాసింది. ఫిర్యాదులోని వివరాల ప్రకారం హైదరాబాద్ కు చెందిన హనా అహ్మద్ ఖాన్(31)కు మూడు సంవత్సరాల క్రితం అనగా 2022, జూన్‌లో మహ్మద్ జైనుద్దీన్‌తో వివాహం జరిగింది. అతడు అమెరికాలోని చికాగో పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్నాడు. వివాహం జరిగిన తర్వాత అతడు అమెరికా వెళ్లిపోగా.. హనా అహ్మద్ మాత్రం రెండు సంవత్సరాలు పాటు తన తల్లిదండ్రుల వద్దే ఉంది. ఈ లోపు హనాకు సంబంధించి వీసా పనులు పూర్తయ్యాయి. దీంతో 2024, ఫిబ్రవరిలో ఆమె అమెరికా వెళ్లి.. తన భర్తను కలుసుకుంది.

కొన్ని రోజుల పాటు బాగానే ఉన్నారు. ఆ తర్వాత జైనుద్దీన్ తన భార్య హనాను వేధించడం ప్రారంభించాడు. రెండు సార్లు గొడవపడటంతో అక్కడి పోలీసులు.. వారికి కౌన్సెలింగ్ కూడా నిర్వహించా రని హనా తండ్రి తెలిపాడు. ఇదిలా ఉంటే భార్యను వదిలించుకోవాలని భావించిన జైనుద్దీన్.. పక్కా ప్లాన్‌తో ఆమెతో కలిసి ఇండియాలో అడుగు పెట్టాడు. 2025 ఫిబ్రవరి 7న వీరిద్దరూ హైదరాబాద్‌కు వచ్చారు. అయితే నేరుగా హనా తల్లిదండ్రుల వద్దకు వెళ్లకుండా.. సోమాజిగూడలోని ది పార్క్ హోటల్‌లో దిగారు. హైదరాబాద్‌కు రావడంతో తన తల్లిదండ్రులకు కలిసి వస్తానని హనా అడగటంతో అతడు అంగీకరించాడు. భర్త ప్లాన్ తెలియని హనా.. అమాయకంగా అతడిని నమ్మి.. హోటల్ నుంచి తన తల్లిదండ్రుల వద్దకు వెళ్లింది. ఆమె అటు వెళ్లగానే జైనుద్దీన్.. హోటల్ రూమ్ ఖాళీ చేసి.. అక్కడ నుంచి నేరుగా విమానాశ్ర యానికి వెళ్లిపోయాడు. తనతో పాటు హనా పాస్‌పోర్ట్, గ్రీన్ కార్డు, ఇతర ముఖ్యమైన పత్రాలు తీసుకుని వెళ్లాడు. జైనుద్దీన్ చెక్ అవుట్ చేసి వెళ్లిపోవడంతో.. హోటల్ సిబ్బంది హనాకు కాల్ చేసి ఈ సమాచారం అందించారు. ఆమె హోటల్‌కు తిరిగి వచ్చి చూడగా.. గ్రీన్ కార్డ్, పాస్‌పోర్ట్, ఎస్ఎస్ఎన్, కొన్ని బంగారు ఆభరణాలు కనిపించలేదని తెలిపింది. జైనుద్దీన్ వాటన్నింటిని ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. దీని గురించి హనా వెంటనే పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. హనా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు అతడిని సంప్రదించడానికి ప్రయత్నించి నప్పటికీ అతడు టచ్‌లోకి రాలేదు. మరోవైపు తమ కూతురి నుంచి అల్లుడు దొంగిలిం చిన పత్రాలు,



విలువైన వస్తువులను తిరిగి తనకు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని హనా తల్లిదండ్రు లు కోరుతున్నారు. హనా మాట్లాడుతూ.. తన భర్త తనని వదిలి వెళ్ళడమే కాకుండా, అమెరికాలో తన కేసు గురించి చట్టపరంగా పోరాడేందుకు ఉన్న అన్ని దారులను మూసివేశాడు అని చెప్పుకొచ్చింది. భర్త తనకు చేసిన అన్యాయం గురించి న్యాయ పోరాటం చేయడం కోసం తాను తిరిగి అమెరికా వెళ్లాలనుకుం టున్నానని.. ఇందుకు తనకు సహాయం చేయమని విదేశాంగ శాఖని కోరింది.

పైగా తన భర్త ఒక అమెరికా కోర్టు నుండి తాము విడాకుల డిక్రీ పొందినట్లు తన తండ్రికి వాట్సాప్ ద్వారా మెసేజ్ పంపాడని హనా తెలిపింది. అసలు తనకు విడాకులు ఎప్పుడు, ఎలా మంజూరు అయ్యాయో తెలియదని వెల్లడించింది. తాను అమెరికా వెళ్లి తన భర్త మీద న్యాయం పోరాటం చేసేందుకు తనకు డూప్లికేట్ గ్రీన్ కార్డ్ వచ్చేలా సాయం చేయాలని కోరింది. ఇప్పటికే తనకు హైదరాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్ట్ ఆఫీస్ నుంచి కొత్త పాస్ట్‌పోర్ట్ వచ్చిందని చెప్పుకొచ్చింది



## సెప్టెంబర్ 30న సెలవు ఇవ్వండి..

తెలంగాణ: ఘనంగా జరుపుకునే సద్దుల బతుకమ్మ పండుగకు ప్రభుత్వ కార్యాలయాలకు సాధారణ సెలవు ప్రకటించాలని కోరింది. టీజీఈజేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, కన్వీనర్ ఏలూరి శ్రీనివాస్ రావు ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు వినతి పత్రం సమర్పించారు. ప్రస్తుతం ఉద్యోగులకు ఇచ్చిన ఆప్షనల్ హాలిడేను సాధారణ సెలవుగా మార్చాలని వారు విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులు పండుగలో పాల్గొనేందుకు ఈ సెలవు చాలా ఉపయోగపడుతుందని వారు తెలిపారు.

ఈ తొమ్మిది రోజులు ప్రత్యేకత కలిగినవే. మొదటి రోజున ఎంగిలి పూల బతుకమ్మ, నుండి సద్దుల బతుకమ్మ వరకు ప్రతి రోజూ భిన్నమైన పేర్లు, ఆచారాలు ఉంటాయి. చివరి రోజు జరిగే సద్దుల బతుకమ్మ అత్యంత వైభవంగా జరుగుతుంది. పూలతో అలంకరించిన బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేస్తారు. ఈ వేడుకలో ఉపయోగించే పూలకు ఔషధ గుణాలు ఉండడం వల్ల ప్రకృతి, ఆరోగ్యం రెండింటికీ అనుసంధానం కలుగుతుంది.

పండుగ ప్రాధాన్యం దృష్ట్యా విద్యాసంస్థలు కూడా ప్రత్యేకంగా సెలవులు ప్రకటించాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు ఈ నెల 21 నుంచి అక్టోబర్ 3వ తేదీ వరకూ దసరా సెలవులు ప్రకటించగా.. జూనియర్ కాలేజీలకు ఈనెల 28 నుంచి అక్టోబర్ 5వ తేదీ వరకూ సెలవులు ఉంటాయి. విద్యార్థులు కుటుంబ సభ్యులతో కలిసి ఈ పండుగ ఆనందాన్ని పంచుకోవడానికి వీలవుతుంది. ఇక ప్రభుత్వ ఉద్యోగుల విషయానికొస్తే.. తెలంగాణ జేఏసీ సద్దుల బతుకమ్మ సందర్భంగా ప్రత్యేక సెలవు మంజూరు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు వినతి పత్రం సమర్పించింది. ఇప్పటికే సెప్టెంబర్ 30న ఆప్షనల్ హాలిడే ఇచ్చినా.. దాన్ని సాధారణ సెలవుగా మార్చాలని కోరుతున్నారు. ఎందుకంటే ఈ పూల పండుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని భావిస్తున్నారు. బతుకమ్మ పండుగ ఒక ఆచారం మాత్రమే కాదు.. అది తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక. పూలతో ప్రకృతి పట్ల కృతజ్ఞతను, కుటుంబ బంధాలను బలపరచే ఈ పండుగ తరతరాలకు అందరికీ ఆనందాన్ని పంచుతోంది.

బతుకమ్మ పండుగను అందరూ కలిసి జరుపుకోవాలని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. సంస్కార భారతి తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బతుకమ్మ సంబరాల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందని పేర్కొన్నారు. ఈ సంబరాలను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సంస్కార భారతి ప్రతినిధులు హాజరయ్యారు.

## రూ.5కే షర్ట్.. ఎగబడ్డ యువకులు..

నారాయణపేట: జిల్లా కొడంగల్‌లో ఓ బట్టల దుకాణదారుడు తన వ్యాపారాన్ని విస్తరించడం కోసం సోషల్ మీడియాలో ఐదు రూపాయలకే షర్ట్ అని ఆఫర్ ప్రకటించాడు. ఇంకేముంది.. అసలే దసరా పండుగ రాబోతుంది. ఈసందర్భంగా చౌకగా బట్టలు వస్తాయని తెలిస్తే జనాలు ఎందుకు ఊరుకుంటారు.. తెల్లవారుజాము నుంచే షాపు ముందు క్యూ కట్టడంతో యజమాని ఆశ్చర్యపోయాడు. ప్రకటించిన ఆఫర్ ప్రకారం ఐదు రూపాయలకే షర్ట్ అమ్మాడు.

సోషల్ మీడియా వల్ల వ్యాపారస్తులకు రూపాయి ఖర్చు లేకుండా ప్రచారం లభిస్తుంది అన్నది వాస్తవం. ఒక్క పోస్ట్ చేస్తే చాలు.. ఎక్కడెక్కడో ఉన్న వారు ఆర్డర్స్ పెడుతుంటారు. అయితే కొన్ని సందర్భాల్లో ఈ ఆఫర్లు.. షాపు యజమానులకు తలనొప్పి తెచ్చి పెడుతుంటాయి. తాజాగా ఈ కోవకు చెందిన సంఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. ఐదు రూపాయలకే షర్ట్ అంటూ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ చూసి జనాలు షాప్ వద్దకు క్యూ కట్టారు. తర్వాత ఏం జరిగిందంటే..

ఈ సంఘటన నారాయణపేట జిల్లాలోని కొడంగల్ పట్టణంలో వెలుగు చూసింది. ఇక్కడ బస్టాండ్ వద్ద ఓ బట్టల షాపు యజమాని.. తన వ్యాపారాన్ని విస్తరించుకోవడానికి సోషల్ మీడియాను వినియోగించేవాడు. ఇన్‌స్టా వేదికగా తన షాపులో వచ్చే కొత్త స్టాక్, ఆఫర్ల గురించి పోస్టులు పెట్టేవాడు. ఈ క్రమంలో తాజాగా బట్టల షాపు యజమాని తన ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్లకు బంపరాఫర్ ప్రకటించాడు. ఐదు రూపాయలకే షర్ట్ అంటూ ప్రకటించాడు.

ఇంకేముందు అసలే దసరా పండుగ రాబోతుంది. కొత్త బట్టలు కొనాలి.. వేల రూపాయలు ఖర్చు చేసే బదులు ఐదు రూపాయలు పెడితే చొక్కా వస్తుంది కదా అని భావించిన జనాలు.. ఎగబడ్డారు. దీంతో షాప్ వద్ద భారీ క్యూ ఏర్పడింది. తెల్లవారుజాము నుంచే యువకులు షాపు వద్దకు చేరుకుని.. క్యూలో నిలబడ్డారు. షాప్ తెరవడానికి వచ్చిన యజమాని.. ఆ క్యూ లైన్ చూసి ఆశ్చర్యపోయాడు. వారిని దాటుకుని వెళ్లి షాపు తెరవడం పెద్ద తలనొప్పిగా మారింది. కానీ ఏం చేస్తాడు.. ఆఫర్ అని ప్రకటించడంతో.. చివరకు షాపు తెరిచి.. చెప్పినట్లుగానే రూ.5కే షర్ట్ అందించాడు. పండగపూట ఇంత తక్కువ ధరకే షర్ట్ లభించడంతో కస్టమర్లు చాలా సంతోషంగా ఫీలవుతున్నారు. షాపు యజమానికి ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఇక ఆఫర్ గురించి తెలిసి.. దూర ప్రాంతాల్లో ఉన్న వారు కూడా షాపు వద్దకు చేరుకున్నారు. కానీ వారికి అవకాశం దక్కలేదు. గతంలో కూడా పలు ప్రాంతాల్లో ఇలానే తక్కువ ధరకే చీరలు, దుస్తులు అంటూ ఆఫర్ ప్రకటించిన సంగతి తెలిసిందే.

# జిమ్‌లో ఎన్టీఆర్ హార్ట్ వర్కవుట్స్..



మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ ఇప్పుడు 'డ్రాగన్' సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇంకా టైటిల్ అధికారికంగా ప్రకటించని ఈ భారీ చిత్రానికి ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. యంగ్ టైగర్ ఫ్యాన్స్ ఈ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గ్లోబల్ స్టార్ డమ్ అందుకున్న తారక్.. 'సలార్'లతో బ్లాక్ బస్టర్లు సాధించిన నీల్ కలిసి బాక్సాఫీస్ ను షేక్ చేయబోతున్నారని భావిస్తున్నారు. మరోవైపు తారక్ సైతం సినిమా కోసం చాలా కష్టపడుతున్నారు. సినిమాలో ఎన్టీఆర్ కొత్త లుక్ ట్రై చేస్తున్నారు. గతంలో కంటే చాలా స్లిమ్ గా, లీన్ లుక్‌లో కనిపించనున్నారు. దీని కోసం ఆయన హార్డ్ వర్కౌట్స్ చేస్తున్నారు. తాజాగా తారక్ జిమ్‌లో చెమటలు కక్కిస్తున్న ఓ వీడియో బయటకు వచ్చింది. ఇందులో ఆయన షర్ట్ లేకుండా కండలు తిరిగిన సిక్స్ ప్యాక్ బాడీని ప్రదర్శిస్తూ, యాబ్స్ చూపిస్తున్నారు. క్యారక్టర్ కోసం ఆయన ట్రాన్స్‌ఫర్మేషన్ చూసి అభిమానులు ఒక్కసారిగా షాక్ అయ్యారు. డ్రాగన్ బీస్ట్ మోడ్ ఆన్ అయిందని, ఆయన బాడీ బాక్సాఫీస్ అని కామెంట్స్ చేస్తున్నారు.

హై ఇంటెన్స్ ఎమోషనల్ యాక్షన్ డ్రామాగా 'ఎన్టీఆర్ నీల్' సినిమా రెడీ అవుతోంది. 1961 గోల్డెన్ ట్రయాంగిల్, కలకత్తా బ్యాక్ డ్రాప్ లో స్టోరీ సెట్ చేయబడిందనే టాక్ ఉంది. ప్రశాంత్ నీల్ గత చిత్రాల మాదిరిగానే గ్రే థీమ్ తో భారీ సెటప్ తో ఈ మూవీ తెరకెక్కుతోంది. తారక్ ఇంతకముందెన్నడూ చూడని పవర్ ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. అందుకోసం నిరంతరం వ్యాయామాలు చేస్తూ, స్ట్రిక్ట్ డైట్ ఫాలో అవుతూ తనని తాను మార్చుకుంటున్నారు. తారక్ జిమ్ లో హెవీ వర్కవుట్స్ చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇదిలా ఉంటే ఎన్టీఆర్ మంగళవారం హైదరాబాద్‌లోని యూఎస్ కాన్సులేట్‌కు వెళ్లారు. కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్‌తో మీట్ అయ్యారు. ఈ విషయాన్ని ఆమె ఎక్స్‌లో పంచుకున్నారు. "కాన్సులేట్‌కు తారక్‌ను ఆహ్వానించడం ఆనందంగా ఉంది! అమెరికాలో చిత్రీకరించబడనున్న అతని ఇటీవలి సినిమాలు, రాబోయే ప్రాజెక్టులు భారతదేశం యునైటెడ్ స్టేట్స్ మధ్య సంబంధాలను బలోపేతం చేయడంతో పాటుగా ఇరు దేశాల మధ్య భాగస్వామ్య శక్తిని, ఉద్యోగాలను సృష్టించడానికి ఉపయోగపడతాయి" అని లారా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్‌తో కలిసి ఉన్న ఫోటోలను షేర్ చేశారు. దీనికి తారక్ స్పందిస్తూ ఆమెను కలవడం ఎంతో ఆనందని అన్నారు.

# ఇళయరాజా మజాకా..



సంగీత దర్శకుడు ఇళయరాజా తన పాటల కాపీరైట్‌ల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా, అజిత్ కుమార్ హీరోగా నటించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' సినిమాలో తన పాటలను అనుమతి లేకుండా ఉపయోగించారని ఆరోపిస్తూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో మద్రాస్ హైకోర్టు సినిమాలోని పాటలను తొలగించాలని ఆదేశించడంతో నెట్‌ఫ్లిక్స్ ఓటీటీ నుంచి సినిమాను తొలగించారు. నిర్మాతలు మాత్రం అన్ని అనుమతులు తీసుకున్నామని చెబుతున్నారు. ఇళయరాజా... భారతీయ సినిమా చరిత్రలో ఒక లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్. గత ఐదున్నర దశాబ్దాలుగా ఆయన తన పాటలతో సంగీత ప్రియులను అలరిస్తున్నారు. ఆయన సంగీతానికి ప్రపంచ వ్యాప్తంగా కోట్లాదిమంది అభిమానులు ఉన్నారు. అయితే మ్యూజిక్ మ్యాస్ట్రో ఇళయరాజా.. తన పాటల కాపీరైట్‌ల విషయంలో మాత్రం చాలా కఠినంగా వ్యవహరిస్తుంటారు. తన అనుమతి లేకుండా చిన్న ట్యూన్ వాడినా కోర్టులో పిటిషన్ వేస్తుంటారు. తన పాటలను ఎవరూ వాడకూడదని, వాడితే కేసులు పెడతానని చాలా కాలంగా హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో తన స్నేహితులపై కేసులు వేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. తాజాగా ఆయన అజిత్ కుమార్ సినిమాకి షాక్ ఇచ్చారు. కోలీవుడ్ స్టార్ అజిత్ కుమార్ హీరోగా అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ'. టాలీవుడ్ ప్రొడ్యూసర్స్ నవీన్ యెర్నేని, వై రవి శంకర్ తమ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై భారీ బడ్జెట్ తో ఈ సినిమాని నిర్మించారు. సమ్మర్ కానుకగా థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా.. బాక్సాఫీస్ దగ్గర మంచి సక్సెస్ సాధించింది. అయితే అనుమతి లేకుండా తన పాటలను సినిమాలో ఉపయోగించారని ఆరోపిస్తూ ఇళయరాజా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇది కాపీరైట్ చట్టానికి విరుద్ధమని, వెంటనే ఆ సాంగ్స్ తొలగించాలని, పాటలు ఉపయోగించినందుకు తగిన నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. ఇళయరాజా పిటిషన్ పై విచారణ జరిపిన మద్రాసు హైకోర్టు.. ఆయన పాటలను 'గుడ్ బ్యాడ్ అగ్లీ' సినిమాలో ప్రదర్శించొద్దంటూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో అజిత్ కుమార్ సినిమాని నెట్‌ఫ్లిక్స్ ఓటీటీ నుంచి తొలగించారు. అయితే ఇండియాలో స్ట్రీమింగ్ నిలిపివేసినప్పటికీ, అమెరికాతో సహా పలు దేశాల్లో నెట్‌ఫ్లిక్స్ లో అందుబాటులో ఉన్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే 'గుడ్ బ్యాడ్ అగ్లీ' వివాదంపై చిత్ర నిర్మాత మైత్రీ రవి ఇటీవల స్పందించారు. తాము విడుదలకు ముందే అన్ని పర్మిషన్లు తీసుకున్నామని, నిబంధనలకు అనుగుణంగా సాంగ్స్ ఉపయోగించామమని తెలిపారు.

# మైల్ స్టోన్ క్లబ్‌లోకి మిరాయ్..

తేజ సజ్జా, మంచు మనోజ్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన లేటెస్ట్ మూవీ మిరాయ్. ఈగల్ ఫేమ్ కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించిన ఈ పాన్ ఇండియా చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ లో రూపొందించారు. హీరోల మార్కెట్, డైరెక్టర్ ట్రాక్ రికార్డ్ వంటివి పట్టించుకోకుండా భారీ బడ్జెట్ తో నిర్మించారు నిర్మాత టీజీ విశ్వప్రసాద్. ఆయన నమ్మకాన్ని నిజం చేస్తూ ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ దిశగా దూసుకుపోతోంది. విడుదలైన ఐదు



రోజుల్లోనే మైల్ స్టోన్ క్లబ్‌లో చేరిపోయింది. మిరాయ్ మూవీ మొదటి రోజే ప్రపంచ వ్యాప్తంగా రూ.27.20 కోట్లు వసూలు చేసినట్లు మేకర్స్ ప్రకటించారు. రెండో రోజు రూ. 28.40 కోట్లు, థర్డ్ డే రూ.25.60 కోట్లు కలెక్ట్ చేయగా.. నాల్గవ రోజు సోమవారం రూ. 10.25 కోట్లు వచ్చినట్లుగా తెలిపారు. ఐదో రోజు రూ.8 కోట్లకు పైగా గ్రాస్ రాబట్టి, రూ.100 కోట్ల మైలురాయి క్లబ్ లో చేరినట్లుగా చిత్ర బృందం సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. ఈ మేరకు పోస్టర్ రిలీజ్ చేసింది. మిరాయ్ చిత్రం 5 రోజుల్లో వరల్డ్ వైడ్ గా రూ. 100.40 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. హనుమాన్ సినిమాతో తొలిసారిగా వంద కోట్ల క్లబ్ లో చేరిన తేజ సజ్జా.. ఇప్పుడు మరోసారి రేర్ ఫీట్ ని అందుకున్నాడు. మరోవైపు ఓవర్ సీస్ లోనూ తేజ అరుదైన ఘనత వహించాడు. మిరాయ్ ఈ చిత్రం నార్త్ అమెరికాలో మిలియన్ డాలర్లు కలెక్ట్ చేసింది. దీంతో బ్యాక్ టూ బ్యాక్ రెండు 2 మిలియన్ సినిమాలు ఉన్న హీరోల జాబితాలో తేజ సజ్జా చేరిపోయాడు. ఇదిలా ఉంటే మిరాయ్ మూవీ బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లు కొట్టిన తరుణంలో.. తేజ, మనోజ్ సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు కొత్త చర్చను తెర మీదకు తీసుకొచ్చాయి. తేజ సజ్జా తన ఫోటోతో ఉన్న పోస్టర్ ను పోస్ట్ చేస్తే.. మంచు మనోజ్ తన పిక్ తో కలెక్షన్ పోస్టర్ పంచుకున్నారు. క్రెడిట్ కోసం ఇలా ఇద్దరూ ఎవరికి వారు వేర్వేరుగా కలెక్షన్ పోస్టులు వేసుకుంటున్నారని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

# ప్రియదర్శి అప్డేట్ అదిరింది..!!

డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో వచ్చిన కామెడీ డ్రామా థ్రిల్లర్ 'సేవ్ ది టైగర్స్' మూడో సీజన్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రియదర్శి పులికొండ, అభినవ్ గోమఠం, కృష్ణ చైతన్య ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సిరీస్ షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది. తాజాగా ప్రియదర్శి ఈ సీజన్ గురించి సోషల్ మీడియాలో ఇంట్రెస్టింగ్ అప్డేట్ పంచుకున్నారు. ఈ సందర్భంగా ఓ ఫోటోని కూడా షేర్ చేశారు. ఇది సీజన్ 3లో అతని పాత్ర ఎలా ఉండబోతోందనేది హింట్ ఇస్తోంది.

తెలుగు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్న కామెడీ డ్రామా థ్రిల్లర్ 'సేవ్ ది టైగర్స్'. మహి వి. రాఘవ్ క్రియేట్ చేసిన ఈ వెబ్ సిరీస్ లో ప్రియదర్శి పులికొండ, అభినవ్ గోమఠం, కృష్ణ చైతన్య, జోర్దార్ సుజాత, పావని గంగిరెడ్డి, దేవయాని శర్మ ప్రధాన పాత్రలు పోషించారు. డిస్నీ ప్లస్ హాట్ స్టార్ ఓటీటీలో ఇప్పటికే స్ట్రీమింగ్ చేయబడిన రెండు సీజన్లకు అనూహ్య స్పందన లభించింది. దీంతో మూడో సీజన్ పై అందరిలో ఆసక్తి నెలకొంది.



తాజాగా 'సేవ్ ది టైగర్' సీజన్-3 సిరీస్ కు సంబంధించి కీలక అప్డేట్ వచ్చేసింది.

'సేవ్ ది టైగర్స్' సిరీస్ లో ప్రియదర్శి పోషించిన ఘంటా రవి పాత్ర ఆడియన్స్ ను విపరీతంగా ఆకట్టుకుంది. రాజకీయాల్లోకి రావాలనుకునే ఒక పాల వ్యాపారిగా, బాధ్యత గల ఇద్దరు పిల్లల తండ్రిగా ఆయన పాత్ర అందరికీ బాగా కనెక్ట్ అయింది. ఓవైపు నవ్విస్తూనే మరోవైపు భావోద్వేగానికి గురి చేసే పాత్ర అది. తెలంగాణ స్లాంగ్ లో అతను చెప్పే డైలాగ్స్ అలరించాయి. అందుకే సీజన్-3లో ఆ పాత్రను ఎలా తీసుకెళ్తారో అని అందరూ వేచి చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రియదర్శి ఈ సిరీస్ గురించి సోషల్ మీడియాలో ఓ ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టారు. 'సేవ్ ది టైగర్స్' సిరీస్ లో భాగంగా సీజన్-3 ఉంటుందని మేకర్స్ రెండో సీజన్ ఎండింగ్ లోనే క్లారిటీ ఇచ్చారు. అయితే ఎప్పుడు తీస్తారు? షూటింగ్ ఎప్పుడు స్టార్ట్ చేస్తారు? ఎప్పుడు స్ట్రీమింగ్ చేస్తారు? అనే విషయాలు వెల్లడించలేదు. అయితే ఇప్పటికే షూటింగ్ జరుగుతోందనే విషయాన్ని ప్రియదర్శి తెలిపారు. తన పాత్రకు సంబంధించిన ఓ ఫోటోని షేర్ చేసుకున్నారు. "మీరు ఆరాధించే వ్యక్తి ఘంటా రవి.. సేవ్ ది టైగర్స్ సీజన్ 3 త్వరలోనే రానుంది" అని పేర్కొన్నారు.

ప్రియదర్శి పోస్ట్ చేసిన ఫోటో చూస్తుంటే.. మూడో సీజన్ లో ఘంటా రవి ఎలక్షన్స్ లో గెలిచి ఎమ్మెల్యే అవుతాడని అర్థమవుతోంది. ప్రియదర్శి డ్రెస్సింగ్ స్టైల్, గన్ మ్యాన్, పీఏ.. ఈ సెటప్ అంతా చూస్తుంటే అదే అనిపిస్తోంది. రాబోయే సీజన్ లో అతని పాత్ర మరింత ఎంటర్టైనింగ్ ఉండే అవకాశం ఉంది. ప్రియదర్శితో పాటుగా ముక్కు అవినాష్, శ్రీకాంత్ అయ్యంగార్ లను కూడా మనం ఈ ఫోటోలో చూడొచ్చు.

'సేవ్ ది టైగర్స్' ఫస్ట్ సీజన్ 2023 ఏప్రిల్ చివర్లో వస్తే.. సీజన్-2 మాత్రం 2024లో వచ్చింది. రెండూ కలిపి మొత్తం 13 ఎపిసోడ్స్ గా స్ట్రీమింగ్ చేశారు. మరి మూడో సీజన్ ను ఈ ఏడాది చివర్లో తీసుకొస్తారా? లేదా వచ్చే ఏడాది ప్రారంభంలో స్ట్రీమింగ్ చేస్తారా? అనేది చూడాలి. సెకండ్ సీజన్ లో ఉన్న సీరత్ కపూర్ తో పాటుగా మిగతా ప్రధాన తారాగణం అంతా థర్డ్ సీజన్ లోనూ కొనసాగనున్నారు. గంగవ్వ, హర్ష వర్ధన్, సత్య కృష్ణన్, బలగం వేణు, కిరీటి తదితరులు ఈ సిరీస్ లో ఇతర కీలక పాత్రలు పోషించారు.

# 'కోర్ట్' కాంబో రిపీట్..



హీరో నాని సమర్పణలో వచ్చిన 'కోర్ట్' చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి విజయం సాధించింది. ప్రియదర్శి హీరోగా నటించిన ఈ సినిమాలో యువ జంట హర్ష్ రోషన్, శ్రీదేవి అపల్ల అందరినీ ఆకట్టుకున్నారు. అయితే ఇప్పుడు ఈ ఇద్దరూ జోడీగా అలరించడానికి రెడీ అయ్యారు. ఈసారి రచయిత కోన వెంకట్ ఈ క్యూట్ కాంబోని తెరపైకి తీసుకొస్తున్నారు. కోన ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్‌పై రోషన్, శ్రీదేవి హీరో హీరోయిన్లుగా 'బ్యాండ్ మేళం' అనే చిత్రాన్ని రూపొందిస్తున్నారు. తెలంగాణ బ్యాక్ డ్రాప్ లో ప్రేమ, భావోద్వేగాలు, సంగీతం కలబోసిన ఈ రూరల్ లవ్ స్టోరీకి సతీష్ జవ్వాజీ దర్శకత్వం వహిస్తున్నాడు. విజయ్ బుల్గానిన్ సంగీతం సమకూరుస్తున్నారు. తాజాగా టైటిల్ గ్లింప్స్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ వీడియో మీరూ చూసేయండి.

# ఒక్కో టికెట్ పై రూ.1000 పెంచుకోడానికి అనుమతి..



పవన్ కళ్యాణ్ హీరోగా సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం ఓజీ అనౌన్స్ మెంట్ రోజు నుంచే ఈ సినిమాపై అంచనాలు ఓ రేంజ్ లో ఉన్నాయి. ఒక విధంగా ఈ ఏడాదిలో భారీ బజ్ తో రాబోతున్న సినిమా ఇదేనని చెప్పాలి. పవర్ స్టార్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం.. దసరా కానుకగా మరో వారం రోజుల్లో థియేటర్లలోకి రాబోతోంది. సినిమా చుట్టూ నెలకొన్న హైప్ ను దృష్టిలో పెట్టుకొని మేకర్స్ భారీగా టికెట్ రేట్లు పెట్టడానికి రెడీ అయ్యారు. తాజాగా ఏపీలో టికెట్ ధరలు పెంచుకోవడానికి ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది.

ఓజీ సినిమా టికెట్ రేట్లు భారీగా పెరగనున్నాయి. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో జీఎస్టీతో కలిపి రూ.125.. మల్టీప్లెక్స్ లలో రూ.150 పెంచుకోడానికి ప్రభుత్వం నుంచి పర్మిషన్ వచ్చింది. సెప్టెంబర్ 25వ తేదీ నుంచి అక్టోబర్ 4వ తేదీ వరకూ.. పది రోజుల పాటు పెంచిన ధరలు అందుబాటులో ఉంటాయి. ఈ మేరకు జీవో జారీ చేసింది. ఇక రిలీజ్ రోజు అర్ధరాత్రి ఒంటి గంటకు ప్రదర్శించే బెనిఫిట్ షోలకు ఒక్కో టికెట్ పై ఏకంగా రూ.1000 పెంచుకోడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ వచ్చింది. ఆ రోజు 5 షోలకు మించి ప్రదర్శించకూడదని తెలిపింది. ఏపీ ప్రభుత్వం రిలీజ్ చేసిన జీవోతో, రాష్ట్రంలో సినిమాకి టికెట్ రేట్లు భారీగా పెరగనున్నాయి. ఇటీవల కాలంలో ఏ సినిమాకి కూడా ఈ స్థాయిలో రేట్స్ హైక్ ఇవ్వలేదు. 'పుష్ప 2' మూవీకి అత్యధికంగా రూ.800 హైక్ ఇచ్చారు. 'హరి హర వీరమల్లు' మూవీ ప్రీమియర్ షోలకు ఒక్కో టికెట్ పై రూ.600 పెంచితేనే సాధారణ ప్రేక్షకుల నుంచి నిరసనలు వ్యక్తమయ్యాయి. ఇప్పుడు ఓజీ బెనిఫిట్ షోలకు ఏకంగా రూ. 1000 పెంచుకోడానికి అనుమతి ఇచ్చారు. పవన్ కళ్యాణ్ ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా ఉన్నారు కాబట్టి, ఆయన సినిమాకి టికెట్ రేట్లు రావడంలో ఆశ్చర్యం ఏమీ లేదు. కాకపోతే దీని వల్ల ఆడియన్స్ జేబులకు చిల్లులు పడే అవకాశం ఉంది. బెనిఫిట్ షోలకు ఎక్కువ శాతం అభిమానులే వస్తుంటారు. కనుక వెయ్యి రూపాయల హైక్ ఇచ్చినా.. కోసం థియేటర్లకు పోటెత్తుతారనే అంచనాలు ఉన్నాయి. తెలంగాణలో కూడా టికెట్ ధరలు పెంచుకోవడానికి నిర్మాతలు దరఖాస్తు చేసుకున్నారు. దీనిపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. హరి హర వీరమల్లు' మూవీకి తెలంగాణలో రేట్లు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఓజీకి కూడా హైక్స్ ఇస్తారని భావిస్తున్నారు. ఒకవేళ టికెట్ రేట్లు పెంపుకు రెండు రాష్ట్రాల్లో అనుమతి వస్తే మాత్రం.. బాక్సాఫీస్ దగ్గర భారీ ఓపెనింగ్స్ గ్యారంటీ.

# నరేంద్ర మోదీ బయోపిక్.. 'మా వందే' ప్రీ లుక్ పోస్టర్..



భారత ప్రధాని నరేంద్ర మోదీ జీవితం ఆధారంగా 'మా వందే' అనే సినిమా రాబోతోంది. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పదనే సందేశంతో, మోదీ జీవితంలోని సంఘటనలను తెరపై చూపించనున్నారు. భారతీయ భాషలతో పాటుగా ఇంగ్లీష్ లోనూ రూపొందిస్తున్నారు. మోదీ బర్త్ డే స్పెషల్ గా ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించి, టైటిల్ పోస్టర్ రిలీజ్ చేశారు. గతంలో మోదీ జీవితం ఆధారంగా తీసిన బయోపిక్ నిరాశపరిచింది. మరి ఈసారి బిగ్ స్క్రీన్ పై మోదీ బయోపిక్ ఎలాంటి రెస్పాన్స్ వస్తుందో చూడాలి.

ఇండియన్ సినిమాలో బయోపిక్ సినిమాలకు ఎల్లప్పుడూ ఆదరణ ఉంటుంది. నిజ జీవితంలో ఎందరికో ఆదర్శంగా నిలిచే వ్యక్తుల జీవితాలను తెర మీద చూడటానికి ప్రేక్షకులు ఆసక్తి చూపిస్తుంటారు. ఇప్పటికే అనేకమంది సినీ రాజకీయ ప్రముఖులు, క్రీడాకారుల జీవిత కథలతో సినిమాలు వచ్చాయి. భావోద్వేగాలు, కమర్షియల్ ఎలిమెంట్స్ కలబోసి సరిగ్గా రూపొందించిన చిత్రాలు విజయం సాధించగా.. డాక్యుమెంటరీ తరహాలో తీసిన బయోపిక్స్ మాత్రం నిరాశ పరిచయాయి. అయితే ప్రధాని నరేంద్ర మోదీ లైఫ్ స్టోరీని బిగ్ స్క్రీన్ మీదకు తీసుకొస్తున్నారు. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీవితం ఆధారంగా ఓ సినిమా రాబోతోంది. మోదీ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు. టైటిల్ అనౌన్స్ మెంట్ తో పాటుగా ప్రీలుక్ పోస్టర్ ను కూడా ఆవిష్కరించారు. మోదీ బయోపిక్ కి 'మా వందే' అనే టైటిల్ ను ఫిక్స్ చేశారు. దీనికి 'ది ఆంథెమ్ ఆఫ్ ఎ మదర్' అనే ట్యాగ్ లైన్ పెట్టారు. "ఎన్నో పోరాటాల కన్నా, తల్లి సంకల్ప బలం గొప్పది" అంటూ టైటిల్ పోస్టర్ రిలీజ్ చేశారు. భారత ప్రధానిగా మోదీ బాధ్యతలు స్వీకరిస్తున్నట్లుగా డిజైన్ చేసిన ఈ పోస్టర్ బ్యాగ్రౌండ్ లో పార్లమెంట్ ని కూడా మనం గమనించవచ్చు. 'మా వందే' సినిమాలో స్టార్ కాస్టింగ్, టాప్ టెక్నీషియన్స్ భాగం అవుతున్నారు. 'మార్కో'తో బ్లాక్ బస్టర్ హిట్టు కొట్టిన మలయాళ నటుడు స్టార్ హీరో ఉన్ని ముకుందన్ ఈ చిత్రంలో నరేంద్ర మోదీ పాత్రలో నటిస్తున్నారు. 'సలార్' మ్యూజిక్ డైరెక్టర్ రవి బస్రూర్ సంగీతం సమకూరుస్తున్నారు. కె.కె. సెంథిల్ కుమార్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. సాబు సిరిల్ ప్రొడక్షన్ డిజైనర్ గా, శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్ గా వర్క్ చేస్తున్నారు. కింగ్ సోలొమన్ యాక్షన్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. క్రాంతి కుమార్.సీహెచ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సిల్వర్ కాస్ట్ క్రియేషన్స్ బ్యానర్ పై వీర్ రెడ్డి భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పదనే సందేశాన్నిస్తూ, ప్రధాని మోదీ జీవితంలోని యదార్థ ఘటనల ఆధారంగా అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా 'మా వందే' సినిమాని తెరకెక్కిస్తున్నరర్లు చిత్ర బృందం తెలిపింది. మోదీ వ్యక్తిగత, రాజకీయ జీవితంలోని సంఘటనలు, విశేషాలను ఎంతో సహజంగా ఈ సినిమాలో చూపించబోతున్నామని చెప్పారు. నరేంద్ర మోదీ ప్రపం నాయకుడిగా ఎదగడం వెనక ఆయన తల్లి హీరాబెన్ ఇచ్చిన ప్రేరణ, తల్లితో మోదీకి గల అను బంధం, భావోద్వేగాలను 'మా వందే' చిత్రంలో ఆవిష్కరించ నున్నట్లు మేకర్స్ చెబుతు న్నారు. మచ్చలేని నాయకుడిగా దేశ సేవకే జీవితాన్ని అంకితం చేస్తున్న ప్రధాని మోదీ జీవిత విశేషాలను, సినిమాటిక్ యూనివర్స్ లో ప్రేక్షకులంద రికీ నచ్చేలా ఆవిష్కరించబోతున్నామని నిర్మాత అన్నారు. నిజానికి 2019లోనే 'పీఎం నరేంద్ర మోదీ' పేరుతో ఓ బయోపిక్ వచ్చింది.

# రెచ్చిపోయిన మచ్చ రవి



తేజ సజ్జా,మంచు మనోజ్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'మిరాయ్'. కార్తీక్ ఘట్టమనేని డైరెక్ట్ చేసిన ఈ చిత్రాన్ని టీజీ విశ్వ ప్రసాద్ నిర్మించారు. గత శుక్రవారం థియేటర్లలోకి వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర భారీ వసూళ్లతో దూసుకుపోతోంది. 4 రోజుల్లోనే 91 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టి ంది. మేకర్స్ ఈ సక్సెస్ ను ప్రేక్షకులతో కలిసి సెలబ్రేట్ చేసుకోడానికి.. మంగళవారం సాయంత్రం విజయవాడలో గ్రాండ్ గా ఈవెంట్ నిర్వహించింది. దీనికి హీరో హీరోయిన్లు, దర్శక నిర్మాతలు హాజరయ్యారు. దీనికి గెస్టుగా హాజరైన రచయిత బీవీఎస్ రవి ఈ సందర్భంగా చిత్ర బృందాన్ని ఆకాశానికి ఎత్తేశారు. బీవీఎస్ రవి మాట్లాడుతూ.. "విజయవాడ అంటే కొండపైన దుర్గమ్మ.. కొండ కింద కృష్ణమ్మ. నేను బెజవాడలో పుట్టి పెరిగినవాడిని. ఇక్కడ తిరిగి, ఇక్కడ థియేటర్లలో ఎన్నో సినిమాలు చూశా. దీనమ్మ.. ఇక్కడ మిరపకాయ బజ్జీలు తిని తిరిగి తిరిగి.. సినీ ఇండస్ట్రీకి వెళ్ళా. రాముడు చేసిన మిరాకిల్.. శ్రీరామచంద్రుడు చేసిన మిరాకిల్. ఈ సినిమాలో హీరో గురించి, మనోజ్, శ్రీయ, రితిక గురించి మాత్రమే కాదు.. మ్యూజిక్ డైరెక్టర్ గౌరహరి గురించి చెప్పాలి. అతను చేసిన ఒక్కొక్క పాట వెంట్రుకలు నిక్కపడుచుకునేలా ఉంది. థియేటర్లో భక్తి పారవస్యంతో ప్రజలు పరుగులెత్తుతున్నారు. హనుమాన్ తో ఆంజనేయ స్వామిని తీసుకొచ్చాడు.. "డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని చూడడానికి చిన్న పిల్లాడిలా, చిన్న కుర్రాడిలా ఉంటాడు. ఇతనొక వండర్ ఫుల్ కిడ్. ఇతనికి తెలియంది లేదు.. కానీ తెలిసినట్టు ఒక్కసారి కూడా కనిపించడు. అదే ఇతనిలోని శక్తి. ఇతనే కెమెరామన్, ఇతనే రైటర్, ఇతనే డైరెక్టర్, ఇతనే ఈ కథకి ఈ సినిమాకి సృష్టికర్త. విఎఫ్ఎక్స్ మొత్తం హైదరాబాద్ లోని ఆఫీస్ లో చేశారంటే.. అది కార్తీకే పనితనం, నిర్మాత విశ్వ ప్రసాద్ ధైర్యం, విశ్వ విజన్. పట్టుకుంటే దీనమ్మ కొట్టాలి.. కొట్టి తీరాలి అని ప్రూవ్ చేశారు. ఆయనకి హ్యాట్సాఫ్" "శ్రియా శరణ్ ఇండస్ట్రీకి వచ్చినప్పుడే నేనూ వచ్చా. నాకు పెళ్లి అయి పిల్లలు పుట్టారు.

# ఓటీటీలోకి 'సుందరకాండ'



నారా రోహిత్ హీరోగా నటించిన రొమాంటిక్ కామెడీ మూవీ 'సుందరకాండ'. ఇందులో శ్రీదేవి విజయ్ కుమార్, వృతి వాఘని హీరోయిన్లుగా నటించారు. వెంకటేష్ నిమ్మలపూడి అనే డెబ్యూ డైరెక్టర్ ఈ చిత్రాన్ని తెరకెక్కించాడు. లాస్ట్ ఇయర్ సెప్టెంబర్ లోనే రిలీజ్ కావలసిన ఈ సినిమా.. ఎట్టకేలకు ఆగస్టు 27న థియేటర్లలో విడుదలైంది. ఆడియన్స్ నుంచి పాజిటివ్ టాక్ తెచ్చుకున్నప్పటికీ, బాక్సాఫీస్ దగ్గర ఆశించిన స్థాయిలో వసూళ్లు రాబట్టలేకపోయింది. తాజాగా ఈ మూవీ ఓటీటీ రిలీజ్ డేట్ లాక్ అయింది.

'సుందరకాండ' సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ జియో హాట్‌స్టార్ కొనుగోలు చేసింది. సెప్టెంబర్ 23వ తేదీ నుంచి స్ట్రీమింగ్ చేయనున్నట్లు అఫిషియల్ గా అనౌన్స్ చేశారు. "ఏ రెండు ప్రేమకథలు ఒకేలా ఉండవు" అంటూ సోషల్ మీడియాలో పోస్టర్ షేర్ చేశారు. తెలుగుతో పాటుగా తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఈ మూవీ స్ట్రీమింగ్ అందుబాటులోకి రానుంది. ఇటీవల కాలంలో ఎంత పెద్ద సినిమా అయినా నెల తిరక్కుండానే ఓటీటీలోకి వచ్చేస్తోంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,